


జీవితంలోని అన్నింటినీ స్వీకరిం చండి; జీవితం మీకు ఏమి ఇచ్చి నా - కొంత సుఖం, కొంత బాధ, ఇ దో ఇదో - వాటన్నింటినీ స్వీకరించి ముందుకు సాగండి. నేను చెప్పేది మీకు అర్థమవుతోందా? ఏదీ కూ డా ఎక్కువ కాలం నిలిచి ఉండదు. అవన్నీ వస్తాయి, పోతాయి. మీరు జీవితాన్ని దాని సంపూర్ణతలో స్వీ కరించి, "ఇది వస్తే సరే" అని అనా లి.అదే సాక్షి భావం లేదా సాక్షాత్కా ర చైతన్యం! మీరు జరిగే ప్రతిదా ని కీ సాక్షిగా ఉంటారు. ఏ సంఘటన కూడా మిమ్మల్ని నాశనం చేయ దు. నిశ్చింతగా ఉండండి - ఏదీ మి మ్మల్ని నిజంగా తాకదు! అవన్నీ వ స్తాయి, పోతాయి. అలలు వస్తా యి, అలలు అదృ శ్యమవుతాయి. అదే అస్తిత్వం యొక్క స్థిరమైన స్థి తి.

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ


www.prajadeevena.com

# ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 206 | గురువారం | 28 మే 2026 | పేజీలు : 04 వెల ‘ 5


# అకాలవర్షంతో అతలాకుతలం

## పలు జిల్లాల్లో ఉరుములు, ఈదురుగాలుల వర్షం

## కల్లాల్లో తడిసిన ధాన్యంతో రైతుల ఆందోళన

## తక్షణమే ధాన్యం కొనుగోళ్లు చేయాలని డిమాండ్





**ప్రజా దీవెన, హైదరాబాద్ :** భానుడి భగభగలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న రాష్ట్ర ప్రజలకు భారీ వర్షంఎండల నుంచి ఉపశమనం కలిగించినా, అన్నదాతలక మాత్రం కన్నీరు మిగిల్చింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. అకాల వర్షాలకు పలు కొనుగోలు కేంద్లా ధాన్యం తడిసిపోయింది. పలుచోట్ల చెట్లు విరిగిపోయాయి రవాణాకు అంతరాయం ఏర్పడింది. సంగారెడ్డిలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు

మిగతా 2 లో

## అధికారులంతా అప్రమత్తం

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం

అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి





# ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి సిద్ధం

### ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి

### జీహెచ్‌ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు

### కేటీఆర్ సవాల్‌పైనా మరోమారు ఘాటు విమర్శలు

### మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి

02

రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. జూన్ చివరి నాటికి మరో లక్ష పూర్తవుతాయన్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు చేశామని మంత్రి వివరించారు. సచివాలయంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్‌తో కలిసి పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు.

# అన్నదాత దీనావస్థ

### కల్లాల్లోనే కళ్లల్లో ఒత్తులు వేసుకుని ఎదురుచూపులు

### ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా ప్ర త్యామ్నాయ చర్యలు చేపట్టాలి

### బీఆర్ఎస్ శ్రేణులు రైతులకు అండగా నిలవాలి

### పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు



03

రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా అనేక వ్యవసాయ మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరి, మొక్కజొన్న తదితర పంటలు తీవ్రంగా దెబ్బతినడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రైతాంగానికి అండగా ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఆపత్కాలంలో రైతన్నలకు భరోసా ఇవ్వాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు.



# సీఎం విజయ్ మోదీతో భేటీ

### రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ప్రధానికి సీఎం వినతి

### పలు అంశాలపై ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం

తమిళనాడు ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ ఢిల్లీలో తొలిసారి జరుపుతున్న అధికారిక పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సేవతీర్థ్‌లో బుధవారంనాడు కలుసు కున్నారు. ఉభయులూ 25 నిమిషాల సేపు సమావేశమయ్యారు. తమిళనాడు సీఎం విజయ్ బుధవారం ప్రధాని మోదీతో భేటీలో పలు అంశాలు చర్చించారని సమాచారం.

# గాంధీభవన్‌లో గందరగోళం

### మంత్రుల సమక్షంలోనే సమరం

హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ సమావేశంలో ఘర్షణ చోటుచేసుకుంది. గాంధీభవన్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్, విహెచ్, ఎమ్మెల్సీలు బల్మూరి, అద్దంకి దయాకర్‌ల సమక్షంలోనే నేతలు ఫిరోజ్‌ఖాన్, ఉస్మాన్ అల్ హజీ బాహాబాహీకి దిగారు.





# క్లైమాక్స్‌కు కర్ణాటకం

### సిద్ధరామయ్యను తప్పుకోవాలని అధిష్టానం సూచన

నేడు గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరినట్లు సమాచారం

30న డికె శివకుమార్ ప్రమాణం చేస్తారన్న ప్రచారం

సిద్ధరామయ్యను రాజ్యసభకు పంపాలని అధిష్టానం నిర్ణయం

04

# అకాలవర్షంతో అతలాకుతలం

మొదటి పేజీ తరువాయి

ఇబ్బంది పడ్డారు. కామారెడ్డి జిల్లాలో వర్షాలకు కల్లాల్లోని ధాన్యం కొట్టుకుపోయింది. సిద్దిపేట జిల్లా ముత్యాలో అత్యధికంగా 12.3 సెం.మీ. వర్షపాతం నమోదయింది. మహబూబూనగర్ జిల్లా భూత్పూర్ మండలంలో 11 సెం.మీ., నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేటలో 8.4 సెం.మీ., నల్లగొండ జిల్లా గుండ్లపల్లిలో 6.2 సెం.మీ. వర్షం కురిసింది. సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. పిడుగులు పడే అవకాశం ఉండటంతో వాతావరణ శాఖ ప్రజలను అప్రమత్తం చేసింది. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ధాన్యం తడిసిపోయి నష్టపోతున్నామని రైతులు ఆరోపించారు. డిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెక్కలు ముక్కలు చేసుకొని, అప్పులు జేసి ఇంటిల్లిపాది ఆరుగాలం శ్రమించి పంటలు పండిస్తే.. అన్నదాతలకు చివరకు కన్నీళ్లే మిగిలాయి. ప్రభుత్వ నిర్లక్ష్యంతో కాంటా పెట్టాల్సిన వడ్లు అకాల వర్షాలకు కండ్ల ముందే నీళ్లలో కొట్టుకుపోతుంటే రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. అష్టకష్టాలు పడి రైతులు కష్టాలను దిగమింగుకొని ధాన్యపు సిరులు పండించారు. పుట్లకొద్ది పండిస్తే ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా, ధాన్యం కొనుగోలు చేయకపోవడం, అరకొరా కొన్నా కాంటాలు పెట్టకపోవడం, నెలల తరబడి గన్నీ సంచులు అందక, మద్దతు ధర లభించక, తరుగు పేరుతో మిల్లర్ల దోపిడీ, తీరా కాంటాలు పెట్టాక లారీల కొరతతో లోడింగ్ చేయకపోవడంతో కల్లాల్లోనే ధాన్యం పంటలు తడిసి ముద్దయ్యింది. సకాలంలో కొనుగోలు చేసి ఉంటే తమకు నష్టం జరిగేది కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు. మెదక్ జిల్లాలో ఈదురు గాలులు బీభత్సం సృష్టించింది. మంగళవారం రాత్రి నుంచి ఈదురు గాలులతో భారీ వర్షం పడడంతో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యం వర్షానికి తడిసిపోయింది. ఈదురు గాలులు భారీగా వీచడంతో చెట్లు కరెంటు స్తంభాలు కూలిపోయాయి. మెదక్ జిల్లాలోని మెదక్, హవేలీ ఘనాపూర్, పాపన్నపేట, కుల్చారం, కౌడిపల్లి, చిలిపిచెడ్, చిన్న శంకరంపేట్, రామాయంపేట, చేగుంట తో పాటు పలు మండలాల్లో కల్లాల్లోని ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దాన్యం బస్తాలు తడిచిపోవడంతో రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు.



ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొని ఉంటే తమకు నష్టం జరిగేది కాదని రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. కొన్నిచోట్ల వడ్ల కుప్పలు ఉండగా మరికొన్ని చోట్ల వరి ధాన్యం బస్తాలో నింపించారు. కాంటజేసిన లారీలు సకాలంలో రాకపోవడంతో ధాన్యం బస్తాలు కొనుగోలు కేంద్రాలలో నిలువ చేశారు. అకాల వర్షానికి వరి ధాన్యం తడిచిపోవడంతో తమకు తీవ్ర నష్టం జరిగిందని రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు.

### పలు జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు

తెలంగాణలో పలు జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. మోస్తరు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఆ సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు హైదరాబాద్ సహా పలు జిల్లాలకు అలర్ట్ జారీ చేశారు. జనగామ, మహబూబ్‌నగర్, మేడ్చల్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రానున్న మూడు గంటల్లో వర్షాలు కురవనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అలాగే రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలకు ఈదురుగాలుల హెచ్చరికలు జారీ చేశారు. ఈ మేరకు ఆయా జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలుగు రాష్ట్రాల్లో రెండు, మూడు రోజులుగా ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని నెలలుగా ఎండలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఇది ఉపశమనం కలిగించినట్లు అయ్యింది. మరోవైపు అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వర్షాల దృష్ట్యా రైతులు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులు సూచిస్తున్నారు.

## అధికారులంతా అప్రమత్తం

### ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలన్న రేవంత్

**హైదరాబాద్,మే27 :** వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలులపై అలర్ట్‌గా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రత్యేకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అదనపు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. కల్లాల్లో నిల్వ ఉంచిన ధాన్యం వర్షానికి తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సీఎం సూచించారు. ఇప్పటికే కొనుగోళ్లు పూర్తయిన కేంద్రాల నుంచి టార్పాలిన్లను ఇతర అవసరమైన ప్రాంతాలకు తరలించాలని పేర్కొన్నారు. రైతుల ధాన్యం భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. అలాగే వాతావరణ కేంద్రం బలమైన ఈదురుగాలుల హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారులు వెంటనే స్పందించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.




# ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి సిద్ధం




**ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి**

**జీహెచ్‌ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు**

**కేటీఆర్ సవాల్‌పైనా మరోమారు ఘాటు విమర్శలు**

**మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. జూన్ చివరి నాటికి మరో లక్ష పూర్తవుతాయన్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు చేశామని మంత్రి వివరించారు. సచివాలయంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్‌తో కలిసి పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు. తొలిదశలో హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికి అవసరమైన కార్యాచరణ కోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లాం. 13 చోట్ల స్థలాలు పరిశీలించాం. జీహెచ్‌ఎంసీలో స్థలం కొరతతో 18వేల ఇళ్లే ఇచ్చాం. పేదల ఇళ్ల కోసం విలువైన ప్రభుత్వ భూములను కేటాయిస్తున్నాం. జీవనోపాధికి అనుగుణంగా ఉండే ప్రాంతాల్లో, నివాసయోగ్యమైన ప్రదేశాల్లో ఇళ్లు నిర్మించి ఇస్తాం అని వివరించారు. పేదల ఆలోచనలు, సూచనలకు అనుగుణంగానే యుద్ధ ప్రాతిపదికన ఇళ్లు నిర్మిస్తాం. ఒక్క రూపాయి ఫీజు కూడా తీసుకోకుండా మహిళల పేరుమీద రిజిస్ట్రేషన్ న్ చేస్తాం. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పంపిణీ జరుగుతుంది. బీఆర్‌ఎస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 10 ఇళ్లు కూడా నిర్మించలేదు. మా ప్రభుత్వం వచ్చాక ఒక్కో నియోజకవర్గానికి 3,500కు పైగా ఇళ్లు ఇచ్చాం. రెండో విడతలో 2వేల ఇళ్లు కేటాయిస్తాం అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే ఇందిరమ్మ ఇళ్లపై బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు, తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం హైదరాబాద్‌లో సవాల్ విసిరారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో నిర్మించిన ఇళ్ల కంటే ఎక్కువ కడితేనే తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. లేదంటే ఎమ్మెల్యేగా కూడా పోటీ చేయనని పేర్కొన్నారు. మీకంటే ఎక్కువ ఇళ్లు నిర్మిస్తే.. మీరు పోటీకి దూరంగా ఉంటారా? అంటూ కేటీఆర్‌ను పొంగులేటి శ్రీనివాసరెడ్డి సవాల్ విసిరారు. వీరిద్దరి మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. తెలంగాణ రాజధాని హైదరాబాద్ మహానగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కట్టినట్లు నిరూపించినా.. తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ సవాల్ విసిరారు. ఈ సవాల్‌పై మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. మే 23వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో హైదరాబాద్‌లోని మూడు కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన తొలి రెండున్నర ఏళ్లలోనే రాష్ట్రంలో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు. ఇందిరమ్మ పాలన అంటే ఏమిటో గ్రామాల్లోకి వెళ్లి ఆ ఇళ్లు కట్టుకున్న కుటుంబాలను అడిగితే తెలుస్తుందని కేటీఆర్‌కు ఆయన స్పష్టం చేశారు. ఫామ్‌హౌస్‌లలో ఉంటే ఏం తెలుస్తుందంటూ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి చురకలంటించారు. అలాగే జూన్ 1వ తేదీన మరో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారని వివరించారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి నిన్న మొన్నటి వరకు జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటిందని కేటీఆర్‌కు పొంగులేటి గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు వీఆర్‌ఎస్ ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కేటీఆర్‌కు పొంగులేటి స్పష్టం చేశారు. దాంతో మీరు ప్రత్యేకంగా రాజకీయ సన్యానం తీసుకోనక్కర్లేదరటూ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి వ్యంగ్యంగా అన్నారు.

# గాంధీభవన్‌లో గందరగోళం

### మంత్రుల సమక్షంలోనే సమరం



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ సమావేశంలో ఘర్షణ చోటుచేసుకుంది. గాంధీభవన్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్, విహెచ్, ఎమ్మెల్సీలు బల్యమూరి, అద్దంకి దయాకర్‌ల సమక్షంలోనే నేతలు ఫిరోజ్‌ఖాన్, ఉస్మాన్ అల్ హాజీ బాహాబాహీకి దిగారు. ప్రొటోకాల్ విషయంలో వీరి మధ్య గొడవ జరిగింది. అజహరుద్దీన్ పక్కన కూర్చునే అంశంలో వివాదం చెలరేగింది. ఈ క్రమంలో ఉస్మాన్ అల్ హాజీ నెట్టివేయడంతో ఫిరోజ్‌ఖాన్ కిందపడిపోయారు. ఇద్దరి మధ్య ఘర్షణను అడ్డుకునేందుకు సీనియర్ నేత వీహెచ్ యత్నించారు. ఆయన్ను కూడా నెట్టివేసేలా వ్యవహరించడంతో నేతలు అడ్డుకున్నారు. ఈ పరిణామంతో మంత్రి అజహరుద్దీన్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. సమావేశం ముగిసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. హైదరాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం గాంధీభవన్ సర్ ప్రక్రియపై చర్చించేందుకు బుధవారం ఏర్పాటు చేసిన సమావేశం తీవ్ర ఉద్రిక్తతకు వేదికైంది. పార్టీ సీనియర్ నేత, మంత్రి మహ్మద్ అజారుద్దీన్ పక్కన కూర్చొనే విషయంలో కాంగ్రెస్ నాయకులు ఫిరోజ్‌ఖాన్, కార్వాన్ ఇన్ చార్జ ఉస్మాన్ ఆల్ హాజీల మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. మొదట ఇద్దరి మధ్య మాటల యుద్ధంతో ప్రారంభమైన ఈ గొడవ కాస్తా శృతిమించి ఒకరి చొక్కాలు ఒకరు పట్టుకునే వరకు వెళ్లింది. ఈ క్రమంలోనే ఆగ్రహంతో ఉస్మాన్.. ఫిరోజ్‌ఖాన్‌ను గట్టిగా తోసేయడంతో ఆయన ఒక్కసారిగా కిందపడిపోయారు. గాంధీభవన్ లో సీనియర్ నేతల సమక్షంలోనే ఈ రసాభాస జరగడంతో అక్కడ ఉన్న పార్టీ శ్రేణులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాయి. ఈ గొడవ మరింత పెద్దది కాకుండా ఉండేందుకు అక్కడే ఉన్న సీనియర్ కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు (వీహెచ్) వెంటనే జోక్యం చేసుకుని ఇరువర్గాలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయితే, ఆవేశంలో ఉన్న నేతలు వీహెచ్‌ను కూడా పక్కకు తోసేసేందుకు ప్రయత్నించడంతో వాతావరణం మరింత వేడెక్కింది. వెంటనే అప్రమత్తమైన మిగతా కాంగ్రెస్ నాయకులు, భద్రతా సిబ్బంది మధ్యలో దూరి ఇరువర్గాలను విడదీయడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

# ఫామ్ హౌస్ వద్ద సీన్ రీ కన్స్ట్రక్షన్



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** పోక్స్ కేసులో నిందితుడు బండి భగీరథ్‌ను బుధవారం పేట్ బషీరాబాద్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. అనంతరం అతడిని మొయినాబాద్‌లోని అరణ్య ఫామ్‌హౌస్‌కు తరలించారు. సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం భగీరథ్‌ను పోలీసులు ఈ ఫామ్‌హౌస్‌కు తీసుకెళ్లినట్ల తెలుస్తోంది. మరోవైపు భగీరథ్‌ను మూడు రోజులపాటు ప్రశ్నించేందుకు పోలీసులకు కోర్టు అనుమతి ఇచ్చింది. పోక్సో కేసులో అరెస్టయిన బండి భగీరథ్ చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న సంగతి తెలిసిందే. అతడిని కస్టడీకి కోరుతూ మేడ్చల్ మల్కాజ్‌గిరి కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు.. బండి భగీరథ్‌ను మూడు రోజుల పాటు పోలీసుల కస్టడీకి ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది.దీంతో బండి భగీరథ్‌ను చంచల్‌గూడ జైలు నుంచి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించారు. అతడిని మూడు రోజుల పాటు పోలీసులు విచారించనున్నారు. బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా.. ఆమెపై అత్యాచారం చేశాడనే ఆరోపణలు బండి భగీరథపై వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో మే 16వ తేదీన అతడిని పేట్ బషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. బండి భగీరథ్ నుంచి మరిన్ని ఆధారాలు సేకరించాల్సి ఉందని.. వారం రోజుల పాటు అతడిని తమ కస్టడీకి ఇవ్వాలని కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో పోలీసులు స్పష్టం చేశారు. కానీ కోర్టు మాత్రం భగీరథ్‌ను మూడు రోజుల వరకే పోలీసుల కస్టడీకి అనుమతి ఇచ్చింది.

# అన్నదాత దీనావస్థ



**పంటల కొనుగోలు లేక దీనావస్థ**

**వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి**

**బీఆర్ఎస్ శ్రేణులు రైతులకు అండగా నిలవాలి**

**పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పిలుపు**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా అనేక వ్యవసాయ మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరి, మొక్కజొన్న తదితర పంటలు తీవ్రంగా దెబ్బతినడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రైతాంగానికి అండగా ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఆపత్కాలంలో రైతన్నలకు భరోసా ఇవ్వాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలతో సహా రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు పలు మార్కెట్ యార్డుల్లో వడ్లు వర్షానికి కొట్టుకుపోతుంటే రైతన్నలు కన్నీరుమున్నీరు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు లేక సెల్‌ఫోన్‌ల వెలుతురులో రైతులు తమ ధాన్యాన్ని కాపాడుకోవడానికి పడుతున్న అవస్థలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ అసమర్థత, ముందుచూపు లేకపోవడం వల్లే నేడు రైతన్నలు ఈ దుస్థితిని ఎదుర్కొంటున్నారని, ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర జాప్యం వల్లే రైతుల ఆరుగాలం కష్టం కళ్లముందే నీళ్లపాలవుతోందని ధ్వజమెత్తారు. ఈ కష్టకాలంలో రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో రైతాంగానికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ శ్రేణులన్నీ క్షేత్రస్థాయిలోకి వెళ్లాలని కేటీఆర్ సూచించారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తక్షణమే తమ తమ పరిధిలో అకాల వర్షాల వల్ల ప్రభావితమైన అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని ఆదేశించారు. రైతుల పక్షాన నిలబడి ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలా, రైతులకు న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచాలని దిశానిర్దేశం చేశారు. మార్కెట్ యార్డుల్లో తడిసిన వరి, మొక్కజొన్న తదితర ధాన్యాన్ని తేమ శాతం, తరుగు లాంటి ఎలాంటి సాకులు చెప్పకుండా బేషరతుగా కనీస మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.



వర్షాలకు పంట నష్టపోయిన రైతులందరికీ వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మొద్దునిద్ర వీడి, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# రైతుల ఆగ్రహంలో కాంగ్రెస్ కొట్టుకుపోతుంది

**ధాన్యం సేకరణలో ఎప్పుడూ లేనంత నిర్లక్ష్యం**

**మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శలు**



**వనపర్తి,మే27 :** రైతులకు దుర్భర పరిస్థితులు కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం మట్టికొట్టుకుపోవడం ఖాయమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. బుధవారం బీఆర్ఎస్ శ్రేణులతో కలసి జిల్లాలోని పెద్దమందడి మండలంలో పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాతలపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరిత చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలమవడం రేవంత్ రెడ్డి చేతగానితనం, నిర్లక్ష్యమేనని ఆరోపించారు. రైతులకు ఉద్దేశపూర్వకంగానే సకాలంలో యూరియా ఇవ్వకుండా, కరెంట్ సరఫరాలో కోతలు పెడుతూ, కొనుగోలులో తీవ్ర జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు. రైతులు విసిగిపోయి తమ ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు అమ్ముకుంటే, ప్రభుత్వంపై భారం పడకుండా ఉంటుందని రేవంత్ కుట్ర చేస్తున్నారని తీవ్రంగా ఆరోపించారు. నాడు కేసీఆర్ పంట చేతికి రాగానే వెంటనే ధాన్యం కొనుగోలు చేసి, వారం రోజుల్లోనే నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారని గుర్తు చేశారు. నేడు రేవంత్ తుగ్లక్ పాలనలో రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవడానికి నెలల తరబడి కొనుగోలు కేంద్రాల్లోనే పడిగాపులు కాయాల్సి వస్తోందని దుయ్యబట్టారు.

# సీఎం విజయ్ మోదీతో భేటీ

**రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ప్రధానికి సీఎం వినతి**

**పలు అంశాలపై ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం**



**న్యూఢిల్లీ :** తమిళనాడు ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ ఢిల్లీలో తొలిసారి జరుపుతున్న అధికారిక పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సేవతీర్థ్‌లో బుధవారంనాడు కలుసు కున్నారు. ఉభయులూ 25 నిమిషాల సేపు సమావేశమయ్యారు. తమిళనాడు సీఎం విజయ్ బుధవారం ప్రధాని మోదీతో భేటీలో పలు అంశాలు చర్చించారని సమాచారం. తొలుత దిల్లీలోని తమిళనాడు భవన్‌కు చేరుకున్న విజయ్.. అనంతరం ప్రధాని కార్యాలయానికి వెళ్లి మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం అయ్యాక ఆయన తొలిసారి ప్రధానితో సమావేశమయ్యారు. దాదాపు 25 నిమిషాలపాటు సాగిన ఈ భేటీలో.. తమిళనాడుకు సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించినట్లు తెలుస్తోంది. తమిళనాడుకు కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సాయంతో పాటు పలు అంశాలు చర్చించినట్లు తెలుస్తోంది. అనంతరం ఇరువురు నేతలు కలిసిన సందర్భంగా తీసిన ఫొటోలను పీఎంవో 'ఎక్స్' వేదికగా పోస్టు చేసింది. ఇటీవల నెదర్లాండ్స్ పర్యటన సందర్భంగా 'అనైమంగళం' రాగి శాసనాలను తిరిగి భారత్‌కు రప్పించడంలో ప్రధాని మోదీ చేసిన కృషికి సీఎం విజయ్ కృతజ్ఞతలు తెలిపారని పేర్కొంటూ తమిళనాడు ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. మేకెదాటు డ్యామ్ వివాదం అంశంపైనా ప్రధానితో చర్చించినట్లు పేర్కొంది. తమిళనాడు మత్స్యకారులను శ్రీలంక నౌకాదళం అరెస్టు చేయడం, వేధించడం వంటి ఘటనలు పెరుగుతుండటంపై సీఎం ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిపింది. ఈ ఏడాదిలోనే 12 అరెస్టులు నమోదయ్యాయని, ప్రస్తుతం 58 మంది మత్స్యకారులు శ్రీలంక నిర్బంధంలో ఉన్నారని ప్రధాని దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించింది. మత్స్యకారులను, వారి పడవలను తక్షణమే విడుదల చేయాలని శ్రీలంక ప్రభుత్వాన్ని కోరాల్సిందిగా అభ్యర్థించినట్లు పేర్కొంది. అనంతరం ఆయన నేరుగా తమిళనాడు హౌస్‌కు చేరుకోవడంతో గౌరవ వందనంతో ఆయనకు సాదర స్వాగతం లభించింది. తమిళనాడు సీఎంగా విజయ్ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత ఢిల్లీకి రావడం ఇదే ప్రథమం. విజయ్ తన పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కూడా కలుసుకోనున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలను 10 జన్‌పథ్‌లో కలుసుకోనున్నారు. విజయ్ సమావేశం నేపథ్యంలో జన్‌పథ్ వెలుపల రాహుల్-విజయ్ ఫోస్టర్లు వెలిసాయి. కాగా, వామపక్షాలు, ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ పార్టీల నేతలు కూడా తమిళనాడు హౌస్‌లో విజయ్‌ను కలుసుకోనున్నారు.

# ఉగాండా మహిళలో ఎబోలా లక్షణాలు

**బెంగళూరుకు చేరుకున్న వెంటనే పరీక్షలు**

**ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స**



**బెంగళూరు :** ఆఫ్రికా దేశాల్లో వేగంగా వ్యాపిస్తోన్న ఎబోలాపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు నెలకొన్న క్రమంలో బెంగళూరులో ఉగాండాకు చెందిన మహిళకు ఈ వ్యాధి లక్షణాలు కన్పించాయి. దీంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆ మహిళ (28) ఈనెల 23న ఉగాండా నుంచి కెంపెగౌడ విమానాశ్రయంలో దిగారు. ఎబోలా ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు అధికారులు స్క్రీనింగ్ నిర్వహిస్తున్న క్రమంలో ఆ మహిళలో ఈ వ్యాధికి సంబంధించి తేలికపాటి లక్షణాలను గుర్తించారు. దీంతో ముందుజాగ్రత్త చర్యగా ఆమెను వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఆమె శాంపిల్స్ సేకరించి, పరీక్షల కోసం పుణెలిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపించారు. రెండు రోజుల్లో వీటి ఫలితాలు వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా.. ప్రస్తుతం ఆ మహిళ ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. కర్ణాటక ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి రిత్విక్ రంజన్‌పాండే దీనిపై మాట్లాడారు. ప్రస్తుతం ఆ మహిళ వైద్యాధికారుల పర్యవేక్షణలో ఉందన్నారు. ఆమెలో కన్పించిన లక్షణాలు ఎబోలాకు సంబంధించినవేనా.. కాదా అనే విషయంపై స్పష్టత ఇవ్వలేమన్నారు. ఈ సందర్భంగా సదరు మహిళలో ఒళ్లునొప్పులు, అలసట వంటి లక్షణాలను ఎయిర్‌పోర్టు సిబ్బంది గుర్తించారు. వెంటనే ఆమెను బెంగళూరు ఇందిరానగర్‌లోని ప్రభుత్వ అంటువ్యాధుల ఆస్పత్రికి తరలించి ఐసోలేట్ చేశారు. మహిళకు ఇప్పటివరకు ఎబోలా వ్యాధి నిర్ధారణ కానప్పటికీ ఆస్పత్రి సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. ఎబోలా నిర్ధారించేందుకు పరీక్ష నమూనాలను పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఔఎ÷ఎ)కి తరలించారు. కాగా, మరో రెండు రోజుల్లో ఫలితాలు వెలువడే అవకాశం ఉంది. మరోవైపు భారతదేశంలో ఎబోలా వైరస్ వ్యాధి కేసులు నమోదు కాలేదని, ప్రయాణికురాలి పరిస్థితి నిలకడగానే ఉందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. 'ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాల్లో ఇటీవల ఎబోలా వైరస్ వ్యాప్తి చెందిన దృష్ట్యా భారత ప్రభుత్వం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తోంది' ఓ ప్రకటనలో పేర్కొంది.

# డిజిటల్ చెల్లింపుల్లో జాగ్రత్త

**ప్రజలను హెచ్చరించిన సిపి సజ్జనార్**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** బక్రీద్ పండుగ నేపథ్యంలో.. డిజిటల్ చెల్లింపుల విషయంలో వ్యాపారులు జాగ్రత్తగా ఉండాలని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. ఇటీవల కాంచన్‌బాగ్, రాజేంద్రనగర్ పీఎస్‌ల పరిధుల్లో రెండు డిజిటల్ మోసాలు వెలుగులోకి వచ్చాయని సీపీ తెలిపారు. కాంచన్‌బాగ్‌లో ఆరుగురు వ్యక్తులు ఒక వ్యాపారితో బేరమాడి, రూ.5వేలు చెల్లించినట్లుగా చూపించే నకిలీ యాప్ స్క్రీన్‌ను చూపించి రూ.68వేల విలువైన పశువులతో ఉడాయించారని తెలిపారు. అదేవిధంగా, రాజేంద్రనగర్‌లో నలుగురు వ్యక్తులు రూ.48వేల విలువైన మేకలను కొనుగోలు చేసి, నకిలీ పేమెంట్ యాప్‌తో బురిడీ కొట్టించారన్నారు. ఖాతాలో డబ్బు జమ కాలేదని గుర్తించిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో, మేకలు, గొర్రెల అమ్మకందారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశువులను అప్పగించే ముందు, మీ బ్యాంకింగ్ ఖాతాలో బ్యాలెన్స్ నిర్ధారించుకోవాలన్నారు. ఎవరైనా మోసం చేయడానికి ప్రయత్నిస్తే డయల్ 100కు కాల్ చేసి పోలీసు అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

# ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన తప్పేంటి

**అరెస్ట్ చేస్తామన్న ప్రచారంపై పాశం యాదగిరి ఆగ్రహం**

**చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లపై ఘాటు విమర్శలు**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ప్రొఫెసర్ కే.నాగేశ్వర్ రావు ఏపీ ప్రభుత్వంపై చేసిన విమర్శల నేపథ్యంలో ఆయనను అరెస్ట్ చేయడానికి జరుగుతున్న ప్రయత్నాలను తెలంగాణ ఉద్యమనేత, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి తీవ్రంగా ఖండించారు. నాగేశ్వర్ రావు చేసిన విమర్శల్లో అంత తప్పు ఏముందని, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు లేదా అని ఆయన పాలకులను ప్రశ్నించారు. కేవలం విమర్శలు చేసినందుకే ఒక మేధావిని అరెస్ట్ చేయడానికి ప్రయత్నించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లపై ఘాటైన విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు విప్లవ వీరుడు చేగువేరా బొమ్మలను, ఆయన సిద్ధాంతాలను గుండెలకు హత్తుకుని తిరిగిన పవన్ కళ్యాణ్, ఈరోజు స్వార్థ రాజకీయాల కోసం చంద్రబాబు నాయుడు బొమ్మలను పట్టుకుని తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. మేధావి, విద్యావేత్త అయిన ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ రావు తో పోలిస్తే పవన్ కళ్యాణ్ ఒక 'లిల్లీపుట్' లాంటివాడని వ్యాఖ్యానించారు. ఎన్నో పెళ్లిళ్లు చేసుకున్న పవన్ కళ్యాణ్ ఇతరులకు సంస్కారం గురించి హితబోధలు చేయడం ఏమిటని ఆయన నిలదీశారు. అసలు అటువంటి వ్యక్తిని తీసుకువెళ్లి ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రిని చేయడమే ఒక పెద్ద తప్పిదమని ఆయన అభిప్రాయపడ్డారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయ వ్యూహాలపై, గత చరిత్రపై పాశం యాదగిరి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎక్కడ పచ్చగా, లాభసాటిగా ఉంటే అక్కడకి వెళ్లి మేసే పశువు తరహాలో, కేవలం అధికారం కోసం రోజుకొక రాజకీయ పార్టీని, రంగులను మార్చే నాయకులు కూడా ఈరోజు నీతులు చెప్తుండటం విడ్డూరంగా ఉందన్నారు. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, మహానటుడు ఎన్టీ రామారావు మరణానికి కారకుడైన వ్యక్తి, ఈరోజు మళ్లీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కూర్చోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో మీడియా అక్రిడిటేషన్ల మరియు ఛానళ్ల యాజమాన్యాలపై ఆయన సంచలన నిజాలను వెల్లడించారు. స్వరాష్ట్రమైన తెలంగాణలో స్థానిక జర్నలిస్టులకు కాకుండా, ప్రస్తుతం మొత్తం ఆంధ్రా ప్రాంతానికి చెందిన జర్నలిస్టులకే అక్రిడిటేషన్ల కార్డులు ఎక్కువగా ఉన్నాయని ఆరోపించారు. తెలంగాణలో వి6 , టి న్యూస్ మినహాయిస్తే, మిగిలిన ప్రధాన వార్తా ఛానళ్లన్నీ ఆంధ్రా యాజమాన్యాల చేతుల్లోనే ఉన్నాయని, మీడియా రంగంలో ఇప్పటికీ వారి ఆధిపత్యమే నడుస్తోందని సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి స్పష్టం చేశారు.

# క్లైమాక్స్‌కు కర్ణాటకం



**సిద్ధరామయ్యను తప్పుకోవాలని అధిష్టానం సూచన**

**నేడు గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరినట్లు సమాచారం**

**30న డికె శివకుమార్ ప్రమాణం చేస్తారన్న ప్రచారం**

**సిద్ధరామయ్యను రాజ్యసభకు పపంపాలని అధిష్టానం నిర్ణయం**

**న్యూఢిల్లీ :** కర్నాటకం క్లైమాక్స్‌కు చేరినట్లు తెలుస్తోంది. కర్ణాటకలో నాయకత్వ మార్పుపై కాంగ్రెస్ అధిష్ఠానం చురుగ్గా పావులు కదుపుతోంది. మే 30వ తేదీ శనివారంనాడు కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేసే అవకాశాలున్నాయని పార్టీ వర్గాల తాజా సమాచారం. కొత్త మంత్రివర్గంలో ముగ్గురు ఉపముఖ్యమంత్రులకు చోటు కల్పిస్తారని తెలుస్తోంది. వీరిలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన ఒకరు, ఓబీసీ వర్గానికి చెందిన మరొకరితో పాటు ఒక మహిళ ఉంటారు. కర్ణాటకలో నాయకత్వ మార్పునకు మార్గం సుగమం చేయాలని, జాతీయ స్థాయిలో కీలకమైన సంస్థాగత బాధ్యత చేపట్టాలని ముఖ్యమంత్రి సిద్ధరామ య్యను పార్టీ అధిష్ఠానం కోరినట్టు విస్తృత ప్రచారం జరుగుతోంది. రాహుల్ గాంధీ నుంచి నేరుగా ఈ సందేశం రావడంతో సిద్ధరామయ్య సైతం పదవి నుంచి తప్పుకునే అవకాశం ఉందని అంటున్నారు. తాజా సమాచారం ప్రకారం, ఈనెల 28న అపాయింట్‌మెంట్ ఇవ్వాలని గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్‌ను సిద్ధరామయ్య కోరారు. అదేరోజు తన రాజీనామా పత్రాన్ని అందజేసి, తన డిప్యూటీ డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమం చేస్తారు. 'గురువారంనాడు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని గవర్నర్‌ను ముఖ్యమంత్రి కోరిన మాట నిజమే' అని సిద్ధరామయ్య సన్నిహితుడు ఒకరు తెలిపారు. సిద్ధరామయ్య పదవి నుంచి తప్పుకోనున్నారనే ఊహాగానాల నేపథ్యంలో తన క్యాబినెట్ మంత్రులతో కీలకమైన బ్రేక్‌ఫాస్ట్ మీట్‌ను ఆయన గురువారం ఉదయం ఏర్పాటు చేయనున్నట్టు అధికారిక వర్గాల సమాచారం. కాగా, ఢిల్లీలో ఉన్న డీకే శివకుమార్ బుధవారం మధ్యాహ్నం బెంగళూరు చేరుకుని తిరిగి గురువారం హస్తినకు వెళ్లారు. ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో జరిగే బ్రేక్‌ఫాస్ట్ సమావేశంలో పాల్గొనే అవకా శం ఉంది.కర్ణాటకలో నాయకత్వ మార్పిడి సజావుగా పూర్తి చేసేందుకు కేంద్ర నాయకత్వం గట్టి కసరత్తే చేస్తోం ది. ఇందులో భాగంగా సీఎం సిద్ధరామయ్య సేవలను కేంద్ర స్థాయిలో ఉపయోగించు కునేందుకు వీలుగా ఆయనను రాజ్యసభకు పంపాలని పట్టుదలగా ఉంది. అయితే ఆలోచించుకునేందుకు తనకు కొంత సమయం ఇవ్వాలని సిద్ధరామయ్య కోరినట్టు పార్టీ వర్గాలు తెలిపా యి. డీకే శివకుమార్‌కు సీఎం పగ్గాలు అప్పగిం చాలని కేంద్ర నాయకత్వం ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకోవడంతో సిద్ధరామయ్య ఎప్పుడు రాజీనామా చేస్తారు? డీకే ఎప్పటిలోగా ప్రమాణస్వీకారం చేస్తారనే అంశాలు ఆసక్తిరకంగా మారాయి. ఇందులో రెండు ఆప్షన్లు ఉన్నట్టు చెబుతున్నారు. ఒక ఆప్షన్ ప్రకారం ఈనెల 28న కానీ 29న కానీ సిద్ధరామయ్య తన రాజీనామా పత్రాన్ని గవర్నర్‌కు అందజేసే అవకాశం ఉంది. అదే జరిగితే ఈవారం చివర్లో 30వ తేదీ డీకే కొత్త సీఎంగా ప్రమాణస్వీకారం చేయవచ్చు. రెండో ఆప్షన్ ప్రకారం సిద్ధరామయ్య పదవి నుంచి తప్పుకునే విషయంలో జాప్యం తలెత్తవచ్చు. అదే జరిగితే జూన్ 18న రాజ్యసభ ఎన్నికలు జరిగిన తర్వాతే సిద్ధరామయ్య రాజీనామా చేయడం, డీకే శివకుమార్ సీఎం పగ్గాలు చేపట్టడం జరుగుతుంది. ఇకపోతే కర్ణాటక నుంచి 4 రాజ్యసభ సీట్లకు ఎన్నికల జరగాల్సి ఉండగా, సంఖ్యా బలం ఆధారంగా 3 సీట్లను కాంగ్రెస్ సునాయాసంగా గెలుచు కుంటుంది. సిద్ధరామయ్యకు ఒక రాజ్యసభ సీటును కాంగ్రెస్ అదిష్ఠానం ఇప్పటికే ఆఫర్ ఇచ్చింది. రెండో సీటు లో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పోటీ చేసే అవకా శం ఉంది. ఖర్గే ప్రస్తుతం కర్ణాటక నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. ఆయన పదవీకాలం త్వరలో ముగి యనుంది. కాగా, మూడో రాజ్యసభ సీటు డీకే శివకుమార్ సోదరుడు డీకే సురేశ్‌కు కేటాయించే అవకాశం ఉన్నట్టు పార్టీ వర్గాల సమాచారం. కాగా, కొత్త మంత్రివర్గంలో కనీసం ముగ్గురు డిప్యూటీ సీఎంలు ఉండాలని, తద్వారా 'పవర్ బ్యాలెన్స్'కు వీలుంటుందని సిద్ధరామయ్య వర్గం ఆలోచనగా ఉన్నట్టు తెలుస్తోంది. డీకే శివకుమార్ చేతిలో ప్రస్తుతం ఉన్న కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్ష పదవిని కూడా ఆ వర్గం కోరుతున్నట్టు చెబుతున్నారు.

# ఈడి అధికారులపై రాళ్లదాడి

**ఈడీ అధికారుల కారుపై రాళ్ల దాడి**

**దాడిలో ధ్వంసం అయిన కారు అద్దాలు**

**అధికారులకు తృటిలో తప్పిన ప్రమాదం**



**తివనంతపురం :** కేరళ మాజీ సీఎం పినరయి విజయన్ ఇంటి వద్ద ఉద్రిక్తత నెలకొంది. మనీలాండరింగ్ కేసు విచారణలో భాగంగా ఆయన నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు చేపట్టారు. వీటిని తీవ్రంగా వ్యతిరేకించిన పినరయి మద్దతుదారులు.. ఇంటి వద్ద ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో ఈడీ అధికారులపై దాడికి పాల్పడ్డారు. వారి కారు అద్దాలు ధ్వంసం చేశారు. పోలీసులు, కేంద్ర బలగాలు నిలువరించే ప్రయత్నం చేసినప్పటికీ వారు వెనక్కి తగ్గకపోవడంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దాడి సమయంలో వాహనంలో మహిళా అధికారులు కూడా ఉన్నట్లు సమాచారం. ఆందోళనకారులను సీపీఎం కార్యకర్తలుగా అనుమానిస్తున్నారు. ఈ ఘటనను ఈడీ తీవ్రంగా పరిగణించింది. ఆందోళనకారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తిరువనంతపురంలోని ధంపనూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇదిలావుంటే కేరళం మాజీ సీఎం పినరయి విజయ్ నివాసంలో ఈడి రెయిడ్స్‌ను వ్యతిరేకిస్తూ ఆయన మద్దతుదారులు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. బుధవారం తిరువనంతపురంలో సోదాల అనంతరం తిరిగి వెళుతున్న ఈడీ అధికారుల వాహనాన్ని అడ్డుకున్నారు. ఈ క్రమంలో కొందరు రాళ్లతో వాహనంపై దాడి చేయడంతో కారు అద్దాలు దెబ్బతిన్నాయి. ఈడీ రాక నేపథ్యంలో పినరయి విజయన్ నివాసానికి ఆయన మద్దతుదారులు భారీగా చేరుకోవడంతో పోలీసులు వారిని చెదరగొట్టారు. ఈడీ అధికారుల వాహనాన్ని అక్కడి నుంచి పంపించేశారు. కేంద్ర ప్రభుత్వం కావాలని ఈడి దాడులు నిర్వహిస్తోందని సీపీఎం నేతలు ఆరోపించారు. కొచ్చిన్ మినరల్స్ అండ్ రిటైల్ లిమిటెడ్ (సీఎంఆర్‌ఎల్) కేసులో మాజీ ముఖ్య మంత్రి పినరయి విజయన్ నివాసాలతో సహా కేరళంలోని 10 ప్రాంగణాల్లో ఈడి సోదాలు నిర్వహిస్తోంది. తిరువనంతపురంలోని మాజీ సీఎం విజయన్ ప్రస్తుత నివాసంతో పాటు ఆయన స్వస్థలమైన కన్నూర్‌లోని మరో ప్రాంగణం, మాజీ సీఎం విజయన్ అల్లుడు, మాజీ మంత్రి మొహమ్మద్ రియాజ్‌కు చెందిన నివాసంలో (కోజికోడ్) కూడా ఈడీ రెయిడ్స్ నిర్వహించింది. సోదాల సమయంలో మాజీ సీఎం, ఆయన కుటుంబ సభ్యులు ఇంట్లోనే ఉండగా బయట మద్దతుదారులు నిరసనలకు తెరతీశారు. సెక్యూరిటీ సిబ్బందిపై కొందరు దాడికి దిగే ప్రయత్నం చేయడంతో పార్టీ సీనియర్ నేతలు వారిని అడ్డుకుని శాంతింపజేసినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. మాజీ సీఎం విజయన్ కూతురు వీణా విజయన్‌కు చెందిన ఐటీ సంస్థ ఎక్సాలాజిక్ సొల్యూషన్స్ నుంచి ఎలాంటి సేవలు పొందకుండానే సీఎంఆర్‌ఎల్ డబ్బులు చెల్లించిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ ఈ రెయిడ్స్ నిర్వహించింది. సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ కూడా రంగంలోకి దిగింది. మొత్తం రూ.2.7 కోట్లు సీఎంఆర్‌ఎల్ నుంచి ఎక్సాలాజిక్‌కు అందినట్టు ఆరోపణలు వచ్చాయి. ఐటీ సర్వీసులు, కన్సల్టెన్సీ సేవల మాటున ఈ చెల్లింపులు సాగినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఇక ఈడీ కేసును కొట్టేయాలంటూ సీఎంఆర్‌ఎల్ దాఖలు చేసిన పిటిషన్‌ను కేరళ హైకోర్టు ఇటీవలే తోసిపుచ్చింది. మరోవైపు, ఈ ఆరోపణలను మాజీ సీఎం విజయన్ గతంలోనే కొట్టిపారేశారు. తమ ఇమేజీని దెబ్బతీసే లక్ష్యంగా ఈ ఆరోపణలు పుట్టుకొచ్చాయని చెప్పారు.

# సింగరేణిలో 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు మాయం

**హరీష్ రావు ఆరోపణల నుంచి దృష్టి మరల్చే యత్నం**

**తనపై నిందలు మోపి మళ్లీ జైలుకు పంపే కుట్రలు**

**మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆరోపణ**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** సింగరేణిలో 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు మాయం పై హరీష్ రావు సంచలన ఆరోపణల నుంచి దృష్టిని మరల్చడానికే మంత్రులు తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మిక సంఘం సమావేశంలో తాను మాట్లాడిన మాటలను వక్రీకరించి తనపై కాంగ్రెస్ ఎమ్మెల్సీలు డీజీపీకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం ఉందని పేర్కొన్నారు. సింగరేణిని సీఎం బామ్మర్దికి అప్పగించారని ఆరోపించారు. తనపై తెలంగాణ ఉద్యమంలో 226 కేసులు ఉన్నాయని, సీసీఎస్ డార్క్ సెల్‌తో సహా హైదరాబాద్ నగరంలో అన్ని పోలీస్ స్టేషన్‌లో ఉన్నానని వెల్లడించారు.సింగరేణి కార్మికులు, ప్రజల ఓట్లతో రెండు సార్లు గెలిచాను.ప్రజల దృష్టిని మరల్చడానికి తన వ్యాఖ్యలను చీప్ ట్రిక్ కింద వాడారని విమర్శించారు. సీఎం కార్యాలయం డైరెక్షన్ మేరకు తనను ట్రోల్ చేస్తున్నారని వివరించారు. మరోసారి తనపై కేసు పెట్టి జైలుకు పంపుతారేమోనన్న అనుమానం వ్యక్తం చేశారు . క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా ఇబ్బందులు పెట్టి జైలుకు పంపారని గుర్తు చేశారు. . ఫార్మా కంపెనీని కాలుస్తా అన్న జడ్చర్ల ఎమ్మెల్యేపై, నరుకుతా అన్న రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాగూర్‌పై కేసులు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. నాడు ప్రగతి భవన్‌ను బాంబులు పెట్టి పేల్చాలని పీసీసీ అధ్యక్షుడి హోదాలో మాట్లాడిన రేవంత్ రెడ్డిపై కేసు పెట్టాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పట్ల ఏ వర్గం సంతృప్తిగా లేదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ ప్రభుత్వం తనను టా÷–గ్గ÷ట్ చేసింది. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి టా÷–గ్గ÷ట్ చేస్తోందని ఆరోపించారు. శ్రీలంకలో,బంగ్లాదేశ్ లో ప్రజలు తిరగబడునట్లు తెలంగాణలోను ప్రజల తిరుగుబాటు వస్తుందని వెల్లడించారు. సీఎం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించే లోగా రైతుల సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నేతలు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ,ఫ్లలె రవికుమార్ , కురువ విజయ్ కుమార్ , తుంగ బాలు , పడాల సతీష్ రాజేష్ ,రవీందర్ రెడ్డి ,హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు పని వేళలు

**రద్దీని తట్టుకునేందుకు ప్రభుత్వం చర్యలు**

**హైదరాబాద్,మే27 :** రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. మే 29 నుంచి జూన్ 3 వరకు అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు పని వేళలు అమలు చేయనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఉదయం 9:30 గంటల నుంచి రాత్రి 7:30 గంటల వరకు రిజిస్ట్రేషన్ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా స్లాట్ బుకింగ్‌ల సంఖ్యను కూడా పెంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే మరికొన్ని రోజులు కూడా అదనపు సేవలు కొనసాగించే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో వేగం, పారదర్శకత పెంచడంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. అలాగే తహసీల్దార్ కార్యాలయాలతో సమన్వయం పెంచి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సౌకర్యమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# గోనె సంచుల్లో డబ్బుల మూటల తరలింపు

**అందుకే సంచుల కొరత: ఆర్ఎస్‌పి ఆరోపణ**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** కాంగ్రెస్ సర్కార్ పాలనలో కొనుగోలు కేంద్రాల్లో సరిపడా గోనె సంచుల సరఫరా లేక ధాన్యం అమ్ముకోలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిసిందే. అయితే ఆ గోనె సంచుల్లేకపోవడానికి కారణం సీఎం రేవంత్ రెడ్డేనంటూ బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చురకలించారు. బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన గోనె బస్తాలు ఎందుకు లేవో తెలుసా..? ఎందుకు లేవంటే ఆ గోనె బస్తాల్లో మన రక్తమాంసాలను పిండి పీల్చి పిప్పి చేసి సంపాదించిన డబ్బును మూటలల్ల పెట్టి.. ఆ మూటలను మొత్తం ప్యాక్ చేసి వాటిని ఢిల్లీకి తరలిస్తున్నడు రేవంత్ రెడ్డి. అందుకే తెలంగాణలో గోనెసంచులు దొరుకతలేవు ఇది వాస్తవం. తెలంగాణలో డబ్బు లేదు. ఎందుకంటే తెలంగాణలో డబ్బంతా అక్కడికి తరలిపోతున్నదని ఆరోపించారు.

# పాక్ మధ్యవర్తిత్వమే అసలు సమస్య

**సెనెటర్ లిండ్సే గ్రాహం అనుమానం**



**వాషింగ్టన్ :** అమెరికా–ఇరాన్ మధ్య కొనసాగుతున్న చర్చల్లో మధ్యవర్తిత్వం వహిస్తున్న పాకిస్థాన్ పాత్రపై అగ్రరాజ్య సెనెటర్ లిండ్సే గ్రాహం అనుమానం వ్యక్తం చేశారు. పాక్ మధ్యవర్తిత్వమే అసలు సమస్య అని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా ఇజ్రాయెల్‌తో శత్రుత్వం నేపథ్యంలో పాకిస్థాన్ నిష్పాక్షిక మధ్యవర్తిగా వ్యవహరించలేదని గ్రాహం అభిప్రాయపడ్డారు. ఇరాన్‌తో శాంతి చర్చల్లో పాల్గొంటున్న దేశాలు అబ్రహం ఒప్పందాలపై సంతకాలు చేయాలంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇచ్చిన పిలుపుపై పాకిస్థాన్ ఆసక్తి కనబరచలేదు. అబ్రహం ఒప్పందాల్లో చేరేది లేదని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తేల్చి చెప్పారు. ఈ నేపథ్యంలో పాక్‌పై గ్రాహం ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఇజ్రాయెల్‌ను వ్యతిరేకించే దేశం మధ్యవర్తిగా వ్యవహరించడం మరింత సమస్యాత్మకం' అని ఆయన వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్‌పై పాకిస్థాన్ సుదీర్ఘ కాలంగా ద్వేషంతో రగిలిపోతోంది. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా గతంలో పాక్ ఉన్నత స్థాయి అధికారులు చేసిన వ్యాఖ్యలు ఆందోళనకరంగా ఉన్నాయి. అబ్రహం ఒప్పందాలపై సంతకాలు చేయాలని ట్రంప్ ఇచ్చిన పిలుపునకు పాక్ వెంటనే సమాధానం ఇవ్వాలి. పాక్ ఎయిర్‌బేస్‌లో ఇరాన్ సైనిక విమానాలు పార్క్ చేసి ఉన్నట్టు ఇటీవల వచ్చిన వార్తలు అవాస్తవాలని కొట్టిపారెయ్యలేం' అని గ్రాహం పేర్కొన్నారు.

# కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాలు

**వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తున్న భక్తులు**

**కాళేశ్వరం,మే27 :** కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాలకు భక్తులు పోటెత్తుతున్నారు. పుష్కరఘాట్‌ల వద్ద తెల్లవారు జాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో చేరుకుని పవిత్ర స్నానాలు ఆచరించారు. వేద మంత్రోచ్ఛరణలు, హారతులు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో కాళేశ్వర క్షేత్రం మార్మోగుతోంది. ఈ నెల 21న ప్రారంభం అయిన పుష్కరాల్లో భక్తులు వివిధ ప్రాంతాల న ఉంచి వచ్చి నదీ స్నానం ఆరిస్తున్నారు. ఈ పుష్కర పుణ్య స్నానాలకు తెలంగాణ రాష్ట్రంలోని నలుమూలల నుంచే కాకుండా మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. హంపి పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతి మహాస్వామి హాజరై పుష్కరఘాట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం భక్తులకు ఆశీర్వచనాలు అందించి, పుష్కరాల ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను గురిం చి వివరించారు. అలాగే దేవాదాయ కమిషనర్ హనుమంతరావు హాజరై పుష్కర స్నానం ఆచరించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు. పుష్కరాల సందర్భంగా శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో సకల ఐశ్వర్య ప్రాసస్థ్యం దుర్గ సూక్త హోమం అత్యంత వైభవంగా జరిగింది. పండితులు వేద మంత్రాల నడుమ హోమ క్రతువులను నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూర్ణాహుతి సమర్పించారు. ఆర్టీసీ సంస్థ సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. పుష్కరఘాట్ వద్ద ఏర్పాటు చేసిన బాహుబలి సెట్టింగ్‌ను చూసి మురిసిపో యిన భక్తులు సెల్ఫీలు దిగుతూ సందడి చేస్తున్నారు. సరస్వతి పుష్కరఘాట్ వద్ద ఏర్పాటు చేసిన సరస్వతి మాత, శివుని విగ్రహాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. అలాగే పిల్లలు ఆడు కోవడానికి ఇక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పిల్లాపాపలతో వచ్చిన భక్తులు ఆహ్లాదాన్ని పొందుతున్నారు. అలాగే అంత్య పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ చూపరులను మంత్రముగ్ధులను చేస్తోంది. కాళేశ్వర ముక్తీశ్వర ఆలయంలో మంగళ, గురువారాల్లో కాల సర్ప దోశ పూజలు నిర్వహించడం ఆనవాయితీ. పుష్కరాల నేపథ్యంలో ఆ పూజలను తాత్కలికంగా నిలిపివేశారు. పుష్కర స్నానం ఆచరించి ఆలయంలో ముక్తీశ్వరుడిని దర్శించుకుని వెళ్లారు. శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయంలో ప్రతి రోజూ శివపార్వతుల కల్యాణ మహోత్సవం నిర్వ హించడం ఇక్కడ ప్రత్యేకత. ఈ ఆలయానికి వచ్చే భక్తులు ఈ కల్యాణోత్సవంలో పాల్గొని పునీతులవుతారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కల్యాణాన్ని నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందిస్తున్నారు.

# రెవెన్యూ శాఖలో పలువురు బదిలీ

**పలు జిల్లాల్లో తహసిల్దార్లను బదిలీ చేస్తూ ఆదేశాలు**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖలో ప్రభుత్వం పలువురు అధికారులను బదిలీ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో పనిచేస్తున్న 12 మంది తహశీల్దార్లను బదిలీ చేస్తూ రెవెన్యూ శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీ అయిన అధికారులకు తక్షణమే అమల్లోకి వచ్చేలా డిస్టిక్ట్ రెవెన్యూ ఆఫీసర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గా కొత్త పోస్టింగులను కేటాయించారు. ఈ బదిలీలకు సంబంధించిన పూర్తి నివేదికను, అధికారులు విధుల్లో చేరిన వివరాలను ప్రభుత్వానికి తక్షణమే సమర్పించాలని భూపరిపాలన ప్రధాన కమిషనర్ తో పాటు సంబంధిత జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. ఉత్తర్వుల ప్రకారం బదిలీ అయిన వారిలో నిర్మల్ తహశీల్దార్ మోతీరామ్ ఎ. ను మంచిర్యాల డీఆర్‌ఓగా, కరీంనగర్‌కు చెందిన బి. రాజేశ్వరిని పెద్దపల్లి డీఆర్‌ఓగా, పెద్దపల్లికి చెందిన కె.వై. ప్రసాద్‌ను జగిత్యాల డీఆర్‌ఓగా నియమించారు.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# గ్రామాభివృద్ధితోనే గ్రామీణ స్థూల జాతీయోత్పత్తి సాధ్యం

## పంచాయతీ రాజ్ శాఖ స్పెషల్ చీ ఫ్ సెక్రటరీ దాన కిషోర్ కీలక వ్యా ఖ్య,



**ప్రజా దీవెన, నల్లగొండ:** గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడు గ్రామీణ స్థూల జాతీయోత్పత్తి పె రుగుతుం దని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీ ణాభివృద్ధి శాఖ స్పెష ల్ చీఫ్ సెక్ర టరీ దానకిషోర్ అన్నారు. ఒకరోజు నల్గొండ జిల్లా పర్యటనలో భాగం గా బుధవారం అయన నల్గొండ జి ల్లా చినకాపర్తి, నార్కెట్ పల్లి గ్రా మాలలో అమలు చేస్తున్న ఉపాధి హామీ, జలసంచాయ్ జనభాగి దా రి తదితర పథకాల పనులను త నిఖీ చేశారు. అంతే కాక నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ ఎల్ బి సి వ ద్ద ఉన్న ఇందిరా మహిళాశక్తి పెట్రో ల్ పంపు నిర్మాణ పనులను, మ హిళా సూపర్ బజార్ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాల యంలో సమావేశ మందిరంలో ఎం పిడివో లు,ఏ పి ఓ లు పంచాయతీ రాజ్ అధికారులతో ఉపాధి హామీ,

జల శక్తి అభియాన్ ,జల్ సంచయ్ జన్ బాఘీదారి పథకాలపై సమీక్షిం చారు. నల్గొండ జిల్లా అత్యధికంగా లక్ష 23 వేల పనిదినాలు కల్పించి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిల వడం పట్ల జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్, ఎంపీడీవోలను ఆయన అ భినందించారు. జిల్లాలో 17 ఎంపీ డీవో పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ లక్ష్యాల సాధనలో మంచి పురోగతి ని తీసుకురావడం పట్ల జిల్లాలో ప నిచేస్తున్న పంచాయతీరాజ్ వింగ్ ను ఆయన అభినందిస్తూ ఇదే వర వడిని కొనసాగించాలన్నారు. జిల్లాలో 941 గ్రామ సమస్య భవ నాలు, 14 ఫుడ్ స్టోరేజ్ గోదాము లు చేపట్టడం, అదేవిధంగా స్వ యం సహాయక మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్లుల నిర్వహణకు స్థలాలు మంజూరు కావాలని కోర డం అభినందనీయమని తెలిపా రు. గ్రామ సమాఖ్య భవనాల ని ర్మాణాలను నవంబర్ లోపు పూర్తి చేయాలని అన్నారు.ఎంపీడీవోలు గ్రామాలను ఎలా అభివృద్ధిలోకి తీ సుకురావాలన్న అంశం ఆలోచిం చాలని, గ్రామాల అభివృద్ధి పంచా యతీరాజ్ విభాగంలో ఎంపీడీవో లు, గ్రామ కార్యదర్శులు,జిల్లా ప రిషత్ సీఈఓ, డిఆర్డిఓ, పంచాయ తీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఎస్ ఈలపై ఆధారపడి ఉందని, వీరందరూ ఒ క బృందంగా ఏర్పడి సమిష్టి నాయ కత్వంతో గ్రామాలను అనుకున్న రీ తిలో అభివృద్ధి చేయవచ్చన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఆర్గా నిక్ వ్యవసాయం వైపు చూస్తున్నా రని, స్వయం సహాయక మహిళా సంఘాలు ఆర్గానిక్ వ్యవసాయం వైపు వెళ్లాలని, భవిష్యత్తులో దీని కి ఎంతో డిమాండ్ ఉంటుందన్నా రు. ఊట కుంటల నిర్మాణం, ఉ ద్యాన పంటల పెంపకం, డైరీ, కూ రగాయల సాగు వంటివి గ్రామాల లో చేపట్టేందుకు ఎంతో అవకాశం ఉందని, దీని ద్వారా గ్రామీణ ప్రాం త ప్రజలకు ఆదాయం వస్తుంద న్నారు. వివిధ రకాల మార్గాల ద్వా రా గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయవచ్చని, గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడు గ్రామీణ ప్రాంత స్థూ ల జాతీయోత్పత్తిని బాగా పెంచేం దుకు అవకాశం కలుగుతుందని చె ప్పారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో గ్రామీణా భివృద్ధికి 34 వేల కోట్ల రూపాయ లు కేటాయించిందని, ఇటీవల రా ష్ట్ర ముఖ్యమంత్రి 8000 గ్రామ స మాఖ్య భవనాల నిర్మాణానికి వ ర్చువల్ గా శంకుస్థాపన చేశారని, గ్రామాలను స్వయం సమృద్ధి చే సేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తు న్నారని, ఇందులో భాగంగానే ప్రతి నెల ఒకటో తేదీన గ్రామపంచాయ తీ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం, గ్రామాలలో వసూలు చేసిన పన్ను లను గ్రామాలకే అప్పజెప్పడం, అ లాగే 800 కోట్ల రూపాయలతో గ్రా మ సమాఖ్య భవనాల నిర్మాణం వంటివి ముఖ్యమని తెలిపారు మ హిళలు రాష్ట్రవ్యాప్తంగా 8029 ధా న్యం కొనుగోలు కేంద్రాలు స్వయం సహాయక సంఘాల మహిళలు ని ర్వహిస్తున్నారని, వీరికి అవసరమై న లాజిస్టిక్స్ ఇచ్చి రైస్ మిల్లులను ఏర్పాటు చేయించే ఆలోచనలో ప్ర భుత్వం ఉన్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ విభాగంలో పెం డింగ్లో ఉన్న 300 కోట్ల రూపాయల ను కూడా ప్రభుత్వం త్వరలోనే వి డుదల చేయనున్నదని, అంతేకాక ఇంజనీరింగ్ విభాగంలో ఖాళీగా ఉ న్న ఇంజనీర్ పోస్టులు కూడా భర్తీ చేయనున్నామని దేశంలో మొదటి సారిగా అన్ని గ్రామాలను బిటి రో డ్లు వేసే విధంగా రాష్ట్రంలో 7000 కిలోమీటర్ల హ్యామ్ రహదారుల ని ర్మాణం గ్రామపంచాయతీలలో చే పట్టనున్నట్లు స్పెషల్ చీఫ్ సెక్రటరీ వెల్లడించారు.గడచిన 2 సం వత్స రాలలో స్వయం సహాయక మహి ళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం 6 5 వేల కోట్ల రూపాయల రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. గ్రామస్థాయి లో ఉండే బంజరు, భూములు బీ డు భూములు సాగులోకి తీసుకు రావడం, గ్రామాలలో ఉన్న వనరు లను సద్వినియోగం చేసుకోవడం ద్వారా గ్రామాలను సమూలంగా మార్చి వేయవచ్చని చెప్పారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లా డుతూ జిల్లాలో గ్రామీణ అభివృద్ధి లో భాగంగా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ముఖ్యంగా ఉపాధి హామీ, జల సంజయ్ జన్ భాగి దారి, పీఎంకేఎస్, మహిళ శక్తి పెట్రోల్ పంపులు నిర్వహణ, సోలా ర్ ప్రాజెక్టులు, ఆర్టీసీ బస్సుల ని ర్వ హణ ,సదప్రాజెక్టుల నిర్వహణ వంటి విషయాలను ఆయన వెల్ల డించారు. పంచాయ తీరాజ్ శాఖ స్పెషల్ కమిషనర్ లక్ష్మి, జాయిం ట్ కమిషనర్ నరసింహులు, డి ఆ ర్డిఓ శేఖర్ రెడ్డి, జెడ్ పిసిఓ ప్రేమ్ క రణ్ రెడ్డి, ఎంపీడీవోలు, ఏపీవోలు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# నల్లగొండ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆకస్మిక తనిఖీ



**ప్రజా దీవెన, నల్లగొండ: నల్లగొండ :** టూ టౌన్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎ స్పీ శరత్ చంద్ర పవార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిపాలన, శాంతి భద్రతల నిర్వ హణ, నేర నియంత్రణ చర్యలు, రి కార్డుల నిర్వహణ, సిబ్బంది పని తీరును సమగ్రంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా స్టేషన్‌లో నమోదై న వివిధ కేసులకు సంబంధించిన ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు, కేస్ డైరీలు, పెండింగ్ కేసుల వివరాలు, కోర్ట్ డిస్పోజల్ రికార్డులు, వారంట్ అ మలు స్థితి తదితర అంశాలను ఎ స్పీ పరిశీలించారు. క్రైమ్ ప్రాపర్టీ రూమ్‌లో భద్రపరిచి న కేసు సంబంధిత వస్తువులు, స్వాధీనం చేసుకున్న సామగ్రి, వా హనాల నిర్వహణను తనిఖీ చేసి వాటిని శాస్త్రీయ పద్ధతిలో భద్రపర చాలని సూచించారు. కోర్ట్ రికార్డ్ రూమ్ నిర్వహణను పరిశీలించి కే సు పత్రాలు సక్రమంగా నిర్వహిం చాలని అధికారులకు ఆదేశించా రు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, వాష్ రూమ్‌లు, మెన్ బ్యారేక్, సి బ్బంది విశ్రాంతి గదులు, తాగునీటి సదుపాయాలను పరిశీలించి సి బ్బందికి మెరుగైన వాతావరణం క ల్పించాలని సూచించారు. పోలీస్ సిబ్బంది కిట్, యూనిఫామ్, ఆ యుధాల నిర్వహణ, డ్యూటీ ని ర్వహణ తీరు, హాజరు పుస్తకాల ను కూడా పరిశీలించారు. శాంతి భద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించిన ఎస్పీ, రాత్రి వేళ ల్లో బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ పార్టీలు నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప ట్టణంలో రద్దీ ప్రాంతాలు, విద్యా సంస్థలు, బస్టాండ్‌లు, మార్కెట్ ప్రాంతాలు, బ్యాంకుల వద్ద పటిష్ట మైన బందోబస్తు ఏర్పాటు చేయా లని తెలిపారు. అనుమానిత వ్య క్తులు, అనుమానాస్పద వాహనా లపై తరచూ తనిఖీలు నిర్వహిం చాలని ఆదేశించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లు, పాత నేరస్తుల క ద లికలపై నిరంతరం నిఘా ఉంచా ల ని, శాంతిభద్రతలకు భంగం కలిగిం చే వారిపై కఠిన చర్యలు తీసుకోవా లని సూచించారు. పోలీస్ అధికారులు, స్టేషన్ సిబ్బం దితో సమావేశం నిర్వహించిన ఎ స్పీ, క్రమశిక్షణతో విధులు నిర్వహి స్తూ ప్రజలకు మెరుగైన సేవలు అం దించాలని సూచించారు. అనంత రం వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతి భ కనబరిచిన సిబ్బందికి రివార్డ్ లు ప్రకటించారు. ఈ తనిఖీలో జి ల్లా ఎస్పి వెంట డిఎస్పీ శివరాం రె డ్డి, టూటౌన్ సీఐ రాఘవరావు, ఎ స్బి సీఐ ఆది రెడ్డి, డిసిఆర్బి సీఐ శ్రీ ను నాయక్, 2 టౌన్ ఎస్.ఐ సైదు లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈద్గా ప్రాంగణాన్ని సందర్శిం చిన నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్



నల్లగొండ : బక్రీద్ ప డుగను పు రస్కరించుకొని మునుగోడు రోడ్డు లో ఉన్న ఈద్గా వద్ద చేపట్టిన ఏ ర్పాట్లను నల్లగొండ జిల్లా ఎస్పీ శర త్ చంద్ర పవార్ పరిశీలించారు. ప్రా ర్థనలకు భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరయ్యే అ వకాశ మున్న నేపథ్యంలో భద్రతా చర్య లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యాలు, తాగునీరు, పరి శుభ్ర త తదితర అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చే శారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ పండుగను ప్రశాంత వాతావ రణంలో జరుపుకునేలా పోలీస్ శా ఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని తె లిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పో లీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తు న్నామని, ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.పండుగ సందర్భంగా సామరస్య వాతావర ణాన్ని కాపాడాలని, యువత సోష ల్ మీడియా వేదికగా అసత్య ప్రచా రాలు, రెచ్చగొట్టే పోస్టులు చేయ కుండా జాగ్రత్తగా ఉండాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండడిఎస్పీ శివరాం రెడ్డి, ఎస్బి సీఐ ఆది రెడ్డి, 1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ హఫీజ్ ఖాన్, డిప్యూటీ మేయర్ ఆమేర్, కార్పొ రేటర్స్,ముస్లిం మత పెద్దలు పాల్గొ న్నారు.

# కేసుల నిర్వహణలో జిల్లా క్రైమ్ రికార్డ్ బ్యూరో కేంద్ర బిందువుగా పనిచేయాలి



**సూర్యాపేట, ప్రజాదీవెన :** ఫంక్షన్ వర్టికల్ నిర్వహణ, కేసుల నిర్వహణ, డిజిటలైజేషన్, కేసుల స్థితిగతుల నమోదు లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ పై అంశాలపై జిల్లా క్రైమ్ రికార్డ్ బ్యూరో పోలీసు అధికారులు, సైబర్ వారియర్స్, ఐటి సాంకేతిక సిబ్బందితో జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ నర్సింహా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాలలో బాధితులకు వేగవంతమైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా సైబర్ నేరాల్లో రూ.50 వేల లోపు డబ్బు కోల్పోయిన బాధితులకు మనీ రిస్టోరేషన్ మేనేజ్‌మెంట్ పోర్టల్ ద్వారా త్వరితగతిన రీఫండ్ అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిస్సింగ్ కేసు చేదనకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, పెండింగ్ కేసులను త్వరితగతిన ఛేదించాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారులు సిఎంఎస్ (కోర్టు మానిటరింగ్ సిస్టమ్)లో ప్రతిరోజూ కోర్టులో జరిగిన కార్యకలాపాలు, హియరింగ్స్, సమన్లు, సీసీ నంబర్లు తదితర వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని తెలిపినారు. రాత్రి వేళల్లో నిర్వహిస్తున్న నైట్ బీట్, పెట్రోలింగ్ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించాలని, పెట్రోలింగ్ వాహనాల్లో ఏర్పాటు చేసిన జీపీఎస్ వ్యవస్థ పర్యవేక్షించాలని ఆదేశించారు. దొంగతనాల నియంత్రణలో బీట్ అధికారులు, పెట్రో కార్లు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. స్టేషన్ రైటర్లు, టెక్నికల్ టీం సిబ్బంది ప్రతి డేటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, వివిధ కేసుల్లో నిర్దేశిత కాలవ్యవధిలో చార్జిషీట్లు దాఖలు చేసేలా ఎస్‌హెచ్‌ఓలకు సహాయకారిగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి రవి, డిసిఆర్పి ఇన్స్పెక్టర్ మగ్దూం అలి, ఎస్ఐ లు యాకూబ్, ఘన్సి రాణీ, ఐటి కోర్ అర్ఎస్ఐ రాజశేఖర్, సైబర్ వారియర్స్, టెక్నికల్ టీం సిబ్బంది ఉన్నారు.

# మహిళల కళ్లల్లో ఆనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యం

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకే ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం.....రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మొరిశెట్టి నివేదిత లక్షాది.




**సూర్యాపేట, ప్రజాదీవెన :** మహిళల ఆర్థికాభివృద్ధి, సాధికారతే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాద్రి లు అన్నారు.బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 22, 23 వార్డుల్లో నిర్వహించిన ఇందిరమ్మ నారీ శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం మహిళల కళ్లల్లో ఆనందం చూడాలనే సంకల్పంతో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఇందిరమ్మ పేరుతో మహిళలకు చీరలు పంపిణీ చేయడం గర్వకారణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.సూర్యాపేటకు ఇప్పటికే 38,500 చీరలు సిద్ధంగా ఉన్నాయని, అవసరమైతే మరిన్ని కూడా తీసుకువస్తామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర చిహ్నమైన పాలపిట్ట రంగుతో రూపొందించిన ఈ చీరలు మహిళల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని అన్నారు. ప్రతి అర్హ త గల మహిళకు చీర అందేలా కౌన్సిలర్లు, ఆర్పీలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.మహిళ ఓ శక్తి మాత్రమే కాదని, ఆలోచన ఉన్న వ్యక్తి అని, కుటుంబాన్ని ఆర్థికంగా నిలబెట్టే శక్తి మహిళకే ఉందన్నారు. మహిళా సంఘాలకు డైరీ ఫామ్‌లు, గోదాములు, రైస్ మిల్లుల నిర్వహణ వంటి అవకాశాలను ప్రభుత్వం కల్పించేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు.సూర్యాపేటలో 27 వేల మహిళా సంఘాలు 95 నుంచి 100 మంది ఆర్పీలు పనిచేయడం ఇక్కడ మహిళల్లో ఉన్న చైతన్యానికి నిదర్శనం అని కొనియాడారు. దామన్న బిడ్డగా తాను ఇక్కడే అందరికీ అందుబాటులో ఉంటున్నానని ఏ అర్ధరాత్రి ఆపద వచ్చిన ఆడపిల్లలకు అండగా కొట్లాడుతానన్నారు. సూర్యాపేటలో వేలాది మహిళా సంఘాలు, వందకు చేరువలో ఆర్పీలు పనిచేయడం మహిళల్లో ఉన్న చైతన్యానికి నిదర్శనమన్నారు. మహిళలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ యండి షఫీ ఉల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్,కౌన్సిలర్లు ఎల్లగి అలివేలు చంటిబాబు, వల్దాసు లక్ష్మి శ్రీను,మెప్మా ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి కూలీల నమోదులో రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లా ముందంజ

## గ్రామీణా భివృద్ధిశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ దానకిషోర్ కితాబు,





**ప్రజా దీవెన, చిట్యాల:** రాష్ట్ర ప్ర భు త్వం మహిళల ఆర్థికాభివృద్ధికి ప్ర త్యేక ప్రాధ్యానత ఇస్తున్నదని పం చాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శా ఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్ అన్నారు. బుధవారం ఆయన చి ట్యాల మండలం చిన్న కాపర్తి గ్రా మంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, జల శక్తి అభియాన్ జన సంచాయ్, జన్ భాగీదారి కా ర్య క్రమాలను పరిశీలించారు. అం తే కాక ఉపాధి కూలీలతో మాట్లాడి ప నులు ఎలా జరుగుతున్నాయ ని? వేతనాలు సమయానికి అందు తు న్నాయా? అవసరమైన సౌక ర్యా లు కల్పిస్తున్నారా? అనిఅడిగి తె లుసుకున్నారు. ఉదయం 7 గం ట ల నుంచి పనులు చేస్తున్నామని, రోజుకు సుమారు రూ.300 వరకు కూలి అందుతోందని మహిళ కూ లీలు తెలిపారు. ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రట రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 16.20 లక్షల మంది ఉ పాధి హామీ కూలీలు పనిచేస్తుండ గా, నల్గొండ జిల్లాలో 1.20 లక్షల మంది పనిచేస్తున్నారని అన్నారు. ఉ పాధి కూలీల నమోదులో రా ష్ట్రంలో ముందంజలో ఉన్న న ల్గొం డ జిల్లాను జిల్లా కలెక్టర్ ను ఈ సం దర్భంగా ఆయన అభినందించా రు. మహిళా సంఘాలకు రూ.5 ల క్షల నుంచి రూ.10 లక్షల వరకు వ డ్డీ లేని రుణాలు అందించేలా ము ఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసు కుంటున్నారని చెప్పారు. గ్రామపంచాయతీ భవనాల నిర్మా ణానికి రూ.870 కోట్లు, మహిళల కోసం ఆర్టీసీ బస్సుల నిర్వహణకు రూ.1300 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అన్ని గ్రామపంచాయతీ భవనాలను డిసెంబర్ నాటికి పూ ర్తి చేయాలని అధికారులను ఆదే శించారు. చిన్నకాపర్తి చెరువును పరిశీలించి,ఉ పాధి పనుల్లో తీస్తు న్న మట్టిని రైతుల పొలాల్లో వేయ డం వల్ల భూమి సారవంతం అవు తుందని తెలిపారు. గ్రామాల్లో తా గునీటి సమస్యల పరిష్కారానికి గ్రామపంచాయతీ నిధులను విని యోగించాలని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రతి నెల మొదటి తేదీన జీతాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటు న్నదని తెలిపారు. జూన్ 12న పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇంకుడు గుం తల నిర్మాణంపై విద్యార్థులకు అవ గాహన కల్పించాలని , చిన్నకాపర్తి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిది ద్దాలని, ప్రస్తుతం ఉన్న 800 కు టుంబాల్లో ఉపాధి హామీ కూలీల సంఖ్యను 500కు పెంచాలని చె ప్పారు. గ్రామపంచాయతీ నర్సరీని సందర్శించి ద్రాక్ష, కాకర, చింత, అ శ్వగంధ, కరివేపాకు, నేరేడు, బా దం, రాగి, మామిడి వంటి మొక్క లను పరిశీలించారు. గ్రామంలో ర హదారులు, హెల్త్ సెంటర్, మహి ళా సంఘాల భవనాల నిర్మాణ ప నులను కూడా పరిశీలించి త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించా రు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ చిన్నకాపర్తి గ్రామంలో ఉ పాధి పథకాల అమలుపై ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. ఉ పాధి కూలీలకు తాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు , టెంట్లు వంటి సౌక ర్యాలు కల్పిస్తున్నామని తెలిపా రు. ఉపాధి హామీ పథకంలో జిల్లా కు జాతీయ అవార్డు రావడం గర్వ కారణమన్నారు. జలసంచాయ్ జ న భాగీ దారి పథకంపై మే 11 నుం చి జూన్ 10 వరకు ఆరు నియోజ కవర్గాల్లో నాలుగు బృందాలతో ప్ర చార రథాలు తిరుగుతూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాయని తెలిపారు.స్పెషల్ కమిషనర్ లక్ష్మి, జాయింట్ కమిషనర్ నరసింహు లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధి కారి శేఖర్ రెడ్డి, జడ్పీ సీఈవో ప్రే మ్ కరణ్ రె డ్డి, ఏపీ డి నరసింహా రావు, జిల్లా సమాక్య అధ్యక్షు రా లు మాధవి, గ్రామ సర్పంచ్ సుంద ర్ ,స్పెషల్ చీఫ్ సెక్రటరీ వెంట ఉ న్నారు.

# పోలవరం ప్రాజెక్టులో విదేశీనిపుణుల బృంద సభ్యుడి పర్యటన



**ప్రజా దీవెన, పోలవరం:** పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్న తీ రుపై విదేశీ నిపుణుల బృందం సం తృప్తి వ్యక్తం చేసింది. ఎలాంటి నా ణ్యతాలోపం లేకుండా ప్రణాళికా బద్దంగా నిర్ణీతకాల వ్యవధిలో ప నులు జరుగుతున్నాయని తొలిరో జు పర్యటనలో బృందం అభిప్రా యపడింది. పోలవరం ప్రాజెక్ట్ ని ర్మాణ తీరు పరిశీలించి సూచనలు, సలహాలు ఇవ్వటానికి నియమించి న అంతర్జాతీయ నిపుణుల బృం దం బుధవారం నుంచి మూడు రో జుల పాటు పోలవరం ప్రాజెక్టులో పర్యటిస్తోంది. ఈ బృందం సభ్య డు సీన్ హించిబెర్గెర్ తొలి రోజు ప్రా జెక్ట్ నిర్మాణ ప్రాంతంలో పర్యటించ టంతో పాటు పనులు జరుగుతు న్న తీరుపై సమీక్షించారు. మధ్యాహ్నం ఒంటిగంట సమయం లో ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతానికి చే రుకున్న ఆయనకు ఆంధ్రప్రదేశ్ జ లవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కా ర్యదర్శి శశిభూషణ్ కుమార్ స్వా గతం పలికారు. ఇటీవలే శశిభూష ణ్ కుమార్ జలవనరుల శాఖ ప్ర త్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యత లు చేపట్టిన విషయం తెలిసిందే. ఆయన బాధ్యతలు చేపట్టిన తరు వాత విదేశీ నిపుణుల బృందం ప ర్యటించటం ఇదే తొలిసారి. విదేశీ నిపుణుల బృందం సభ్యుడు బెర్గెర్ తో పాటు కేంద్ర జల వనరుల సం ఘం చీఫ్ ఇంజనీర్ సరబ్జిత్ సింగ్ బక్షి, డైరెక్టర్ మనీష్ రాథోర్, ఉప సంచాలకులు అశ్వనీ కుమార్ వ ర్మ, గౌరవ్ తివారీ , జలవనరుల శా ఖ ఉప కమిషనర్ గౌరవ్ సింఘా య్, కేంద్ర మట్టి, పదార్థాల పరిశో ధనా కేంద్రం శాస్త్రవేత్తలు సచిన్ గు ప్త, రవి అగర్వాల్ పర్యటించారు. పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ ముఖ్య కార్య నిర్వహణ అధికారి సంజీవ్ వోహ్రా, సభ్య కార్యదర్శి ఎం రఘు రామ్, చీఫ్ ఇంజనీర్ ఎం రమేష్ కుమార్, ఆంధ్ర ప్రదేశ్ జలవనరుల శాఖ సలహాదారు ఎం వెంకటేశ్వర రావు, ఈఎన్సి కే నరసింహ మూ ర్తి, ఎస్ ఈ ఆర్ రామచంద్రరావు, మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రా స్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎ ల్ ) చీఫ్ జనరల్ మేనేజర్ రఫీ, పో లవరం ప్రాజెక్ట్ జనరల్ మేనేజర్ ఏ గంగాధర్ గంగాధర్, డెప్యూటీ జన రల్ మేనేజర్ మురళి పమ్మి తదిత రులు విదేశీ నిపుణులు, కేంద్ర ప్ర భుత్వ ప్రతినిధి బృందం పర్యటన, సమీక్షలో పాల్గొన్నారు. తొలుత విదేశీ నిపుణుడు బెర్గెర్, కేంద్ర అధికారుల బృందం ఇప్పటి వరకు జరిగిన పనులపై సమీక్షిం చింది. పోలవరం ప్రాజెక్ట్ ఎస్ ఈ రామచంద్ర రావు జరిగిన పనులు, ప్రస్తుతం ప్రధానంగా జరుగుతున్న డయాఫ్రమ్ వాల్ పనులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. బెర్గెర్ తో పాటు కేంద్ర బృందం స భ్యులు పనులు జరిగిన, జరుగు తున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశా రు. తాము గత సమావేశాల్లో చేసి న సూచనలు, సలహాలు పాటిస్తూ ఎప్పటికపుడు నిర్మాణాన్ని వేగవం తంగా చేశారని చెప్పారు. అవసర మైన అనుమతులు తీసుకు రా వ టంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అ ధికారులు, నిర్మాణ సంస్థ సమ న్వయంతో పని చేయటం వల్లే ఇది సాధ్యమైందన్నారు. ప్రాజెక్ట్ నిర్మా ణంలో భాగస్వాము లైన వారంద రిని అభినందించారు. సమీక్షా సమావేశం అనంతరం విదే శీ నిపుణుడు బెర్గెర్, కేంద్ర, రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యామ్ గ్యాప్ 1, 2 లను జి హిల్ నుంచి వీక్షించారు. నిర్మాణ సంస్థ ఎంఈఐఎల్ ప్రతి ని ధులు వారికి ఈసి ఆర్ ఎఫ్ ని ర్మా ణం జరుగుతున్న తీరును వివ రిం చారు. విదేశీ నిపుణుడు బెర్గెర్, కేం ద్ర అధికారుల బృందం పర్యటన గురు, శుక్రవారాల్లో కూడా కొనసా గనుంది.

### పోలవరం ప్రాజెక్ట్ లో రెండో రో జు సిఎస్ఎంఆర్ఎస్ పరీక్షలు

పోలవరం ప్రాజెక్ట్ లో కేంద్ర మట్టి, పదార్థాల పరిశోధనా సంస్థ (సి ఎస్ ఎం ఆర్ ఎస్) బృందం బుధ వారం రెండో రోజు పరీక్షలు నిర్వ హించింది. ఈ పరీక్షలు గురువారం కూడా కొనసాగనున్నాయి. ఈ బృందంలో సి ఎస్ ఎం ఆర్ ఎస్ లో ని మట్టి, వివిధ పదార్థాల పరీక్షల నిపుణులు సిద్దార్థ్ పీ హెడవూ, హ రి టి నాయర్, గౌరవ్ పాండే ఉన్నా రు. వీరు బుధవారం గ్యాప్ 2 ప్రాం తంలో 14 పరీక్షలు నిర్వహించా రు. ఈ పరీక్షల్లో గ్యాప్ 2 లో వాడి న మట్టిలో తేమ శాతం యెంత ఉంది, దాని పటుత్వం ఎలా ఉందో చూసారు. ఇదే తరహాలో రాతిని కూడా పరీక్షించారు. ప్రాజెక్ట్ నిర్మా ణంలో భవిష్యత్ అవసరాల కోసం వినియోగించే మట్టి నాణ్యత ఎ లా ఉందొ కూడా పరీక్షలు నిర్వ హించారు. ప్రాజెక్ట్ ఎర్త్ కం రాక్ ఫి ల్ డ్యామ్ పనులు వేగంగా జరుగు తున్నాయి. ఈ నేపథ్యంలో ఒక పొర తరువాత మరో పొర నిర్మిం చే సమయంలో ఎక్కువగా పరీక్ష లు నిర్వహించి పటుత్వాన్ని పరీక్షి స్తామని శాస్త్రవేత్తలు తెలిపారు. సి ఎస్ ఎం ఆర్ ఎస్ బృందం వెంట జలవనరుల శాఖ డి ఈ లు డి శ్రీ నివాస్, శ్రీకాంత్, విజయ్ కుమార్, ఎం ఈ ఐ ఎల్ పోలవరం ప్రాజెక్ట్ జిఎం ఏ గంగాధర్, డిజిఎంలు ము రళి పమ్మి, గుట్టపాటి శంకరయ్య ఉన్నారు.

# బక్రీద్‌కు గోవుల కుర్బానీ ఇవ్వవద్దు

### గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలి



**ప్రజా దీవెన, తుంగతుర్తి :** బక్రీద్ పండుగ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ ముస్లింలు గోవులను కుర్బానీ ఇవ్వవద్దని నియోజకవర్గ మైనార్టీ సంఘం నాయకులు మొహమ్మద్ నసీరుద్దీన్ అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ భారతదేశంలో గోవును కోట్లాదిమంది హిందువులు పవిత్రంగా గోమాతగా పూజిస్తారని అన్నారు, మతసామరస్యాన్ని కాపాడుకునేందుకు హిందువుల మనోభావాలను గౌరవిస్తూ బక్రీద్ పండుగ సందర్భంగా గోవులను కుర్బాని ఇవ్వకూడదని మత పెద్దలు తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయమని అన్నారు, దేశంలో శాంతి సోదర భావం, సౌభ్రాతత్వం, నెలకొనాలంటే ప్రజలు ఒకరి మతాలను మరొకరు పరస్పరం గౌరవించుకోవాలని అన్నారు, గోరక్షణ కేవలం ఒక మతానికి సంబంధించినది కాదని అది భారతీయ సంస్కృతిలో వ్యవసాయం రంగంలో గోవు వెన్నుముకని అన్నారు, అందుకే కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గోవును జాతీయ జంతువుగా ప్రకటించి చట్టపరమైన రక్షణ కల్పించాలని కోరారు.

# శాలిగౌరారంలో ఆధార్ సేవా కేంద్రం లేక ప్రజల పాట్లు

**శాలిగౌరారం :** నల్గొండ జిల్లా శాలిగౌరారం మండల కేంద్రంలో ఆధార్ సేవా కేంద్రం లేకపోవడంతో 34 గ్రామాల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. చిన్నపాటి ఆధార్ సవరణల కోసం కూడా నల్గొండ, నకిరేకల్, సూర్యాపేట లేదా హైదరాబాద్‌కు 40 కిలోమీటర్లు తిరగాల్సి వస్తోంది. 24 రెవెన్యూ గ్రామాలు, 10 ఆవాస గ్రామాలున్న శాలిగౌరారం మండలంలో ఒక్క ఆధార్ సెంటర్ కూడా లేదు. దీంతో ఆధార్ కొత్తగా తీసుకోవడం, మొబైల్ నంబర్ లింక్, అడ్రస్ మార్పు, పుట్టిన తేదీ సవరణ, బయోమెట్రిక్ అప్డేట్ వంటి పనులన్నింటికీ జిల్లా కేంద్రాలపై ఆధారపడాల్సి వస్తోంది. ఒక్కోసారి సర్వర్ డౌన్, లైన్ ఎక్కువగా ఉండటంతో రెండు మూడు రోజులు తిరిగినా పని కావడం లేదని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు, గర్భిణులు, విద్యార్థులు, రోజువారీ కూలీలు తీవ్రంగా నష్టపోతున్నారు. బ్యాంకు ఖాతా, రేషన్, పెన్షన్, స్కాలర్‌షిప్, పాస్‌పోర్ట్, సిమ్ కార్డు, భూ రిజిస్ట్రేషన్.. ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు పనికీ ఆధార్ తప్పనిసరి కావడంతో ఆధార్ సెంటర్ లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, మీసేవ కేంద్రం ఉన్నప్పటికీ ఆధార్ సేవలు అందుబాటులో లేకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# హత్య కేసు నిందితుల అరెస్ట్



**ప్రజా దీవెన,కోదాడ:** అత్యంత పాశవికంగా హత్య చేసి పోలీసులకు ఎలాంటి ఆధారాలు దొరకకుండా తప్పించుకోవాలని చూసిన ప్రధాన నిందితుడు సోమేష్ ను పోలీసులు సాంకేతిక ఆధారాలతో అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఇప్పటికే ఎ2, ఎ3, ఎ4 నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్కు పంపగా.. తాజాగా అసలు సూత్రధారి అయిన ఏ వన్ సోమేశ్ పోలీసుల వలలో చిక్కాడు. బుధవారం కోదాడ రూరల్ సిఐ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి కేసు వివరాలను వెల్లడించారు. సోషల్ మీడియాలో ఫేమస్ కావాలనే వికృత ఆలోచనతోనే సోమేశ్ ఈ హత్యకు పాల్పడినట్లు విచారణలోబయటపడిందన్నారు.

హత్యకు ముందు నుంచే పక్కా స్కెచ్ వేసుకున్న నిందితుడు.. ఎలాంటి టెక్నికల్ ఎవిడెన్స్ దొరకకుండా ప్రతి అడుగులో జాగ్రత్తలు తీసుకున్నాడని తెలిపారు. అయితే పోలీసుల నిఘా, సాంకేతిక విశ్లేషణ, అనుమానితుల కదలికలపై ప్రత్యేక దృష్టితో కేసును ఛేదించినట్లు చెప్పారు. హత్య అనంతరం పరారీలో ఉన్న సోమేశ్ను ప్రత్యేక బృందాలు గాలించి అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు.జిల్లా వ్యాప్తంగా తీవ్ర కలకలం...ఫోటోల విషయంలో ఏర్పడిన విభేదాలు నేపథ్యంలో సోమేష్ పథకం ప్రకారం కండిషన్ నిర్మానుషను ప్రాంతానికి పిలిపించి రాయితో దాడి చేసి కొంత బిగించేసి అనంతరం కత్తితో గొంతు కోసినట్లు తెలిపారు. సంఘటన స్థలం నుంచి రక్తం మరకలు ఉన్న రాయి వాటిల్లో దుస్తులు తదితరు ఆదాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు సాంకేతిక ఆధారాల ద్వారా నిందితులను గుర్తించామని తెలిపారు. పరాయిడ్ లో ఉన్న సోమేశ్వరం హుజూర్నగర్ అరెస్టు చేసి అతని వద్ద నుంచి మొబైల్ ఫోన్ బైకు రక్తపు మరకలు ఉన్న దు-స్తులను స్వాధీనం చేసుకున్నారు. కేసు విచారణలో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా ప్రశంసించినట్లు సమాచారం. ఫేమస్ కావాలనే పిచ్చి చివరకు ఓ యువకుడి ప్రాణాలను బలితీసుకోగా.. నిందితుడి క్రూరత్వంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కేసును వేగంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన కోదాడ రూరల్ పోలీసులను జిల్లా ఎస్పీ నరసింహ అభినందించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ రూరల్ సీఐ రామకృష్ణారెడ్డి, రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి, మేళ్లచెరువు ఎస్సై నవీన్ కుమార్, చింతలపాలెం ఎస్సై పరమేష్, కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు

# డీజీపీని కలిసిన పెండెం




**సూర్యాపేట, ప్రజాదీవెన :** డాక్టర్ పెండెం కృష్ణ కుమార్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ (4 టైమ్స్),400 పాత్రల నటుడు,రచయిత, పర్యావరణవేత్త, సోషల్ వర్కర్ డీజీపీ కార్యాలయం నందు తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సి వి ఆనంద్ గారినిబుధవారం కలిసి అభినందనలు తెలిపి పర్యావరణ రక్షణ కొరకు క్లాత్ బ్యాగులు వాడవలసిందిగా సమాజానికి సూచిస్తున్నట్లు డీజీపీ గారికి తెలిపారు. ఈ సందర్భంగా డా,, కృష్ణ కుమార్ డిజిపి గారికి క్లాత్ బ్యాగులను అందజేశారు. కృష్ణకుమార్ ఇప్పటికే లక్ష సంచులకు పైగా ప్రజలకు అందించినందుకు గాను సేవలకు, సాధించిన గిన్నిస్ రికార్డులకు డిజిపి ప్రశంసించారు.

# పరిశ్రమల్లో కార్మికుల భద్రతే ప్రధానధ్యేయం

## నల్లగొండ కలెక్టర్ బడుగు చంద్రశేఖర్





**ప్రజా దీవెన, నల్లగొండ:** పరిశ్రమలలో పనిచేసే కార్మికుల భ ద్రతే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని జి ల్లా కలెక్టర్, జిల్లా సంక్షోభ (క్రైసిస్) కమిటీ చైర్మన్ బి. చంద్రశేఖర్ అ న్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి క్రైసిస్( సంక్షోభ) కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలోని పలు పారిశ్రామిక యాజమాన్యాలు, ట్రాన్స్పోర్ట్, లారీ అసోసియేషన్ ,ఎన్ డి ఆర్ ఎఫ్, ఫైర్, పోలీస్, రెవెన్యూ, తదితర శాఖల అధికారులు ,లారీ అసోసియేషన్, ఐఎన్టీయూసీ సంఘాల ప్రతినిధులు హాజరైన ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల నల్గొండ జిల్లా లోని పరిశ్రమలలో సంభవించిన ప్రమాదాలను ప్రస్తావిస్తూ ఇకపై అలాంటి సంఘటనలు జరగకుండా చూడాల్సిన అవసరం ఉందని, ఒకవేళ అలాంటి సంఘటనలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా క్రైసిస్ కమిటీ తీసుకోవాల్సిన చర్యలపై ఆలోచించాలన్నారు. ముఖ్యంగా ప్రమాదాల సందర్భంగా ప్రాణ నష్టం జరగకుండా కార్మికుల భద్రతే ధ్యేయంగా ప్రతి శాఖ , ప్రభుత్వం, ఇతరులు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు .కార్మికుల భద్రతతో పాటు, మ్యానుఫ్యాక్చరింగ్ సేఫ్టీ కూడా ముఖ్యమని , ఎక్కడైనా ప్రమాదం సంభవించిచనప్పుడు తక్షణమే సమాచారం చేరవేసేలా అందరు సమన్వయంతో కృషి చేయాలని, ఇందుకు స్థానిక క్రైసిస్ గ్రూపును ఏర్పాటు చేయాలని ,పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. కార్మికుల భద్రతలో భాగంగా ప్రతి కంపెనీ వారంలోగా సేఫ్టీ ఆడిట్ నివేదికలను సమర్పించాలన్నారు. అలాగే ఆయా ఫ్యాక్టరీలలో ఎంతమంది కార్మికులు పని చేస్తున్నారో ఖచ్చితమైన వివరాలు సమర్పించాలని, ప్రమాదాలు జరిగినప్పుడు ఎంతమంది కార్మికులు ప్రమాదంలో చిక్కుకున్నారో తెలుసుకునేందుకు ఇది ఎంతగానో పనికొస్తుందని అన్నారు .కార్మికులు ఫ్యాక్టరీలో అడుగుపెట్టేముందు సెక్యూరిటీ డెస్క్ వద్దనే అటెండెన్స్ రిజిస్టర్ ఏర్పాటు చేయాలని, కార్మికులకు సంబంధించి ప్రతి ప్రాణం చాలా ముఖ్యమైందని, ప్రమాదాలు సంభవించిన సమయంలో ప్రమాదవశాత్తు ఎవరైనా మరణిస్తే చెల్లించే నష్టపరిహారం, అలాగే ప్రతి కార్మికునికి కనీస వేతనం చెల్లించేలా చూడాల్సిన బాధ్యత ఫ్యాక్టరీ యాజమాన్యాలపై ఉందని, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల కనీస వేతనాలను పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ, నష్టపరిహారం, ఆరోగ్యానికి సంబంధించిన అంశాలపై ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, ఈ అంశాలలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని అన్నారు. జిల్లా అధికారులు ఈ విషయంలో అందరు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవడమే కాకుండా, ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకునే అంశాలపై కూడా జిల్లా స్థాయి క్రైసిస్ కమిటీ చూడాల్సిన అవసరం ఉందన్నారు.

వైటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ విజయకుమార్ ఇటీవల వైటిపిఎస్ మూడవ యూనిట్లో సంభవించిన ప్రమాదం సందర్భంగా తీసుకున్న చర్యలను వివరించగా, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి జిల్లా క్రైసిస్ కమిటీ విధి,విధానాలు ,ఇటీవల నోస్ కంపెనీలో సంభవించిన ప్రమాద సంఘటనలపై వివరించారు. ఎన్ డి ఆర్ ఎఫ్ కమాండెంట్ దామోదర్ సింగ్ మాట్లాడుతూ వివిధ పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించినప్పుడు అందరూ సమన్వయంతో, చురుకుగా పని చేయాలని సూచించారు. ఐఎన్టీయూసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ నాగన్న మాట్లాడుతూ ప్రమాదాలు సంభవించేందుకు ఆస్కారం ఉన్న కంపెనీలను ముందుగానే గుర్తించి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఆలోచించాలని, అలాగే ప్రభుత్వం పెంచిన కనీస వేతనాలు అమలయ్యేలా చూడాలని సూచించారు. లారీ అసోసియేషన్ నుండి హాజరైన దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కెమికల్స్ తీసుకు వెళ్లే ట్యాంకర్లు, లారీలు తప్పనిసరిగా ఎలాంటి కెమికల్ తీసుకెళ్తున్నారో పెద్ద అక్షరాలతో రాయాలని, రియాక్టర్స్ వద్ద పనిచేసే వారికి కచ్చితంగా సమయపాలన పాటించేలా చూడాలని ,టాంకర్లు సగం వరకు కాకుండా ఫుల్ ట్యాంకర్లు పంపించాల్సిన అవసరం ఉందని, అన్ని ఫ్యాక్టరీల వద్ద అంబులెన్స్ సిద్ధంగా ఉంచాల్సిన అవసరం ఉందని అన్నారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా క్రైసిస్ కమి టీలోని అధికారులు ఈ సమా వేశా నికి హాజరయ్యారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

## నల్లగొండ కలెక్టర్ బి. చంద్రశేఖర్





**ప్రజా దీవెన, నల్లగొండ:** వానాకాల పంటల సాగులో రైతు లకు నాణ్యమైన విత్తనాలు అం దించాలని, నకిలీ విత్తనాలు విక్ర యించే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని జిల్లా కలెక్టర్. బి చం ద్రశేఖర్ హెచ్చరించారు. బుధవా రం ఉదయాదిత్య భవన్లో వ్యవ సాయ , హార్టికల్చర్ శాఖల ఆధ్వ ర్యంలో ఎరువుల దుకాణాల య జమానులు, వ్యవసాయ అధికారు లు, ఏఈవోలతో నిర్వహించిన స మీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లా డుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలి ,నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకొంటాం నకిలీ విత్తనాల పట్ల , రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నకిలీ విత్తనాలపై సమాచారం ఉంటే వెంటనే తెలి యజేయాలని కోరారు.రైతులు వరి సాగుపై మాత్రమే ఆధారపడ కుండా ప్రత్యామ్నాయ పంటల వై పు మళ్లేలా అవగాహన కల్పిం చాలని సూచించారు. యూరియా వినియోగాన్ని తగ్గించి నానో యూ రియాను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు దాని వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు.ఏఎంఆర్పీ కెనాల్ లైనింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో బావుల కింద సాగు చేసుకునే విధానాలపై రైతులకు సూచనలు ఇవ్వాలని, ఏ ఒక్క రైతు ఇబ్బందులు పడకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు.

హార్టికల్చర్ పంటలలో మునగాకు సాగును ప్రోత్సహించాలని, రైతులకు వానాకాల పంటలపై పూర్తి వివరాలు తెలియజేయాలని చెప్పారు. రైతులను మోసం చేసే నకిలీ విత్తనాల వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అలాగే ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేసి ప్రతిరోజూ 6 వేల నమోదులు పూర్తి చేసేలా లక్ష్యంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, జిల్లా ఉద్యానఅ ధికారీ సుభాషిని, తెలంగాణ సీడ్స్ రీజనల్ మేనేజర్ కృష్ణవేణి, వ్యవ సాయ అధికారులు హాజర య్యారు.

# జిల్లాలో 6లక్షల 96218 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

## నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్





**ప్రజా దీవెన, నల్లగొండ:** రబీ ధాన్యం సేకరణలో భాగంగా నల్గొండ జిల్లాలో ఇప్పటివరకు 1663 కోట్ల రూపాయల విలువ చేసే 6 లక్షల 96218 మెట్రిక్ ట న్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారు దల శాఖ మంత్రి కి తెలియజేశారు. బుధవారం రాష్ట్ర పౌరసరఫరాలు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకు మార్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావుతో కలి సి హైదరాబాద్ నుండి రబీ ధాన్యం సేకరణ పై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎ స్పీలు, పౌరసరఫరాల శాఖ అధి కారులతో వీడియో కాన్ఫరెన్స్ ని ర్వహించారు.జిల్లాలో రబీ ధాన్యం సేకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ వివరిస్తూ ఇంకా 46,312 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనాల్సి ఉందని తెలిపారు. రబీ ధాన్యం కొనుగోలు కు జిల్లాలో 459 కొనుగోలు కేంద్రా లు ప్రారంభించగా, ఇప్పటివరకు 202 కొనుగోలు కేంద్రాలను మూసివేసామని, ఇంకా 257 కొనుగోలు కేంద్రాలు పనిచేస్తున్నా యని ,ఈనెల 31 వరకు జిల్లాలో దాన్యం సేకరణను పూర్తి చేస్తామని తెలిపారు.జిల్లాలో ప్రతిరోజు 500 నుండి 550 వరకు లారీలను ఏ ర్పాటు చేసి ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నామని, ప్రతి మిల్లు వద్ద స్టాండ్ బై గా కొన్ని వాహనాలు ఏ ర్పాటు చేసుకొని రైస్ మిల్లులకు పంపిస్తున్నామని, ఎక్కడ ధాన్యం రవాణా ఆగకుండా చర్యలు తీసు కుంటున్నామని చెప్పారు. అంత కుముందు రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ . ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెలాఖరు వరకు రబీ ధాన్యం కొనుగోలును పూర్తిచేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లు చివరి దశకు చేరుకున్నందున చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యా న్ని పంపించేందుకు రవాణా సమ స్యలు రాకుండా లారీలతోపాటు, సిమెంటు లారీలు, ట్రాక్టర్లు వినియోగించాలని,ఈ నెల 31 తర్వాత కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఉండకూడదని చెప్పారు. మిల్లుల వద్ద అన్లోడింగ్ సమస్యలు లేకుండా చూసుకోవాలని చెప్పారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, పౌరసరఫరాల డిఎం రామ్ పతి నాయక్, డిఎస్ఓ వెంకటేశం, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.



# బక్రీద్ పండుగకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

## నల్లగొండ అడిషనల్ ఎస్పీ రమేష్



**ప్రజా దీవెన నల్లగొండ క్రైమ్:** బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతి భద్రతలను కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ రమేష్ పోలీస్ అధికారులు, సిబ్బం దికి ప్రత్యేక బ్రీఫింగ్ నిర్వహిం చా రు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడు తూ పండుగ వేళ ప్రజలు ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకునేలా అన్ని మసీదులు, ఈద్గాహ్‌లు, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, మార్కెట్ ప్రాంతాలలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రార్థనల సమయంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.అంతేకాకుండా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై నిరంతర నిఘా ఉంచాలని, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. సోషల్ మీడియా లో మత విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, తప్పుడు ప్రచారాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐటీ కోర్ విభా గాన్ని అప్రమత్తం చేశారు. ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని, ఏదైనా అనుమానాస్పద సమాచారం తెలిసిన వెంటనే డయల్--100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.ఈ బ్రీఫింగ్‌లో 2 టౌన్ సిఐ రాఘవరావు, 1 టౌన్ రాజశేఖర్ రెడ్డి,ట్రాఫిక్ సిఐ మహా లక్ష్మయ్య, ఉమెన్ పోలీస్ స్టేషన్ సిఐ కరుణా కర్,ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవంతంగా హాకా ధాన్యం కొనుగోలు కేంద్రం ముగింపు



**ప్రజా దీవెన, నాంపల్లి:** నాంపల్లి మండలం పెద్దాపురం గ్రామంలో హక దొడ్లు సన్నాలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం విజయవంతంగా నిర్వహించినట్లు డాక్టర్ గాలెంక విజయ్ కుమార్ తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ దొడ్డు రకం వరి ధాన్యం 62 లారీలు 441 రైతుల దగ్గర నుంచి 17735. 60 క్వింటాలు కొనుగోలు చేయడం జరిగింది అన్నారు. సన్నాలు ధాన్యం 1 లారీ 10 మంది రైతులు 280.80 క్వింటాళ్లు కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో లారీ ట్రాన్స్పోర్ట్ వెంకటరమణ, లారీ ట్రాన్స్పోర్ట్ సబ్ కాంట్రాక్టర్ రాజలింగం, కమిటీ సభ్యులు డాక్టర్ గాలెంక ఇందిర, భవాని బూచపమ్మ వెంకటమ్మ రైతులు హామాలీలు తదితరులు పాల్గొన్నారు.

# అనంతుని ఆభరణాలు మాయం

## సంచలనంగా మారిన డీజీపీ నివేదిక

**తిరువనంతపురం :** ప్రసిద్ధ శ్రీ పద్మనాభస్వామి ఆలయంలో బంగారం, వజ్రాల ఆభరణాలు అదృశ్యం కావడం సంచలనం సృష్టిస్తోంది. ఈ విషయాన్ని సాక్షాత్తూ కేరళ డీజీపీ వెల్లడించడంతో ఆలయ భద్రతపై భక్తుల్లో అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. స్వామివారి ఆభరణాలు కనిపించకుండా పోయాయని కేరళ హోంశాఖ సెక్రటరీకి డీజీపీ సమర్పించిన నివేదిక చర్చనీయాంశమైంది. డీజీపీ నివేదిక ప్రకారం.. ఆలయం నుంచి సుమారు 78 గ్రాముల బంగారు, వజ్రాల ఆభరణాలు అదృశ్యమయ్యాయి. వాటిలో వైరమ్ నామంగా పిలువబడే వజ్రాల ఆభరణం కూడా ఉంది. అధికారిక రికార్డుల ప్రకారం వైరమ్ నామాన్ని మరమ్మతుల కోసం కొన్ని నెలల కిందట ఆలయం నుంచి బయటకు తీసుకెళ్లారు. కానీ, ఆ తర్వాత దానిని తిరిగి తీసుకురాలేదు. అదే విధంగా ఆరు నెలల కిందట ఆలయం నుంచి తీసుకెళ్లిన బంగారు దీపం కూడా కనిపించకుండా పోయింది. దీంతో ప్రస్తుతం ఉన్న భద్రతా ఏర్పాట్లపై డీజీపీ ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టి భద్రతను పటిష్ఠం చేయాలని హోం శాఖ సెక్రటరీని కోరారు. సందర్భంగా స్వామివారి విలువైన ఆభరణాల నిర్వహణపై డీజీపీ పలు కీలక సూచనలు చేశారు. అన్ని బంగారు, వెండి వస్తువులను సురక్షిత ఖజానాలకు తరలించాలని నివేదికలో పేర్కొన్నారు. సరైన తనిఖీ లేకుండా ఏ వ్యక్తినీ లోపలికి అనుమతించకుండా పటిష్ఠ భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల కానుకలను ప్రత్యేక లాకర్లలో భద్రపరచాలనీ సూచించారు. మరోవైపు స్వామివారి ఆభరణాలు అదృశ్యం కావడంపై భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శ్రీ పద్మనాభ స్వామివారి శతాబ్దాల నాటి సంపద నిర్వహణలో నిర్లక్ష్యంపై ఆగ్రహిస్తున్నారు.

# సన్‌రైజర్స్ ఇంటిదారి

## ఎలిమినేటర్‌లో రాజస్థాన్ విక్టరీ

### విధ్వంసమే విస్తుపోయేలా.. బీభత్సం అర్థం మారేలా..

ముల్లన్‌పూర్: ఐపీఎల్19వ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పోరు ముగిసింది. లీగ్ దశలో రాజస్థాన్ రాయల్స్‌పై రెండుసార్లు గెలిచిన రైజర్స్ ఈసారి యంగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ సిక్సర్ల సునామీలో కొట్టుకుపోయింది. బుధవారం జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో బౌలింగ్, బ్యాటింగ్‌లో తేలిపోయి 47 రన్స్ తేడాతో చిత్తయింది. తొలుత రాజస్థాన్ 20 ఓవర్లలో243/8 స్కోరు చేసింది. వైభవ్‌తో పాటు ధ్రువ్ జురెల్ (21 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 50) కూడా రాణించాడు. అనంతరం ఛేజింగ్‌లో రైజర్స్ 19.2 ఓవర్లలో 196 రన్స్‌కే ఆలౌటైంది. నితీశ్ రెడ్డి (38), సలీల్ అరోరా (35), ఇషాన్ (33) టాప్ స్కోరర్లు. జోఫ్రా ఆర్చర్ (3/58), జడేజా (2/21) దెబ్బకొట్టారు. వైభవ్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.

### రైజర్స్ ఫ్లాప్ షో

భారీ హిట్టర్లంతా బ్యాట్లెత్తేయడంతో రికార్డు ఛేదనలో సన్‌రైజర్స్ చతికిల పడింది. రాజస్థాన్ స్టార్ పేసర్ ఆర్చర్ అద్భుత బౌలింగ్‌లో హైదరాబాద్‌ను వణికించాడు. ఇన్నింగ్స్ రెండో బాల్‌కే ఓపెనర్ అభిషేక్ (0)ను గోల్డెన్ డకౌట్ చేసి.. రైజర్స్ పతనాన్ని ఆరంభించాడు. వన్‌డౌన్‌లో వచ్చిన ఇషాన్ కిషన్ ఫోర్లు, సిక్సర్లతో ఎదురుదాడి చేసినా.. మూడో ఓవర్లో ఫెరీరా క్యాచ్‌తో అతడిని పెవిలియన్ చేర్చిన ఆర్చర్ మరో దెబ్బకొట్టాడు. నాలుగు బంతుల తర్వాత బర్గర్ బౌలింగ్‌లో స్మరన్ (1) కూడా పెవిలియన్ బాట పట్టాడు. ఇక ఐదో ఓవర్లో ఆర్చర్ విసిరిన 150.4 కి.మీ స్పీడ్ బాల్‌కు హెడ్ (17) క్లీన్ బౌల్డ్ అవ్వడంతో 54/4తో రైజర్స్ పూర్తిగా డిఫెన్స్‌లో పడిపోయింది. ఆదుకుంటాడని ఆశించిన మరో హార్డ్ హిట్టర్



క్లాసెన్ (18)ను ఏడో ఓవర్లో యశ్‌రాజ్ ఐదో వికెట్‌గా ఎల్బీ చేశాడు. ఈ దశలో నితీశ్ రెడ్డి, సలీల్ అరోరా కొద్దిసేపు ప్రతిఘటించారు. ఆరో వికెట్‌కు 50 రన్స్ జోడించిన తర్వాత జడేజా బౌలింగ్‌లో నితీశ్.. షనకకు క్యాచ్ ఇవ్వగా.. వెంటనే కెప్టెన్ కమిన్స్ (1) ఏడో వికెట్‌గా వెనుదిరిగాడు. జడేజా బౌలింగ్‌లోనే సలీల్ కూడా క్యాచ్ ఔటవడంతో రైజర్స్ ఓటమి ఖాయమైంది. ఆఖరి ఓవర్ వరకు పోరాడిన శివాంగ్ కుమార్ (27) వైభవ్‌కు క్యాచ్ ఇవ్వడంతో హైదరాబాద్ పోరాటం ముగిసింది.

### సూర్యవంశీ ఊచకోత

వైభవ్ సూర్యవంశీ ఈ ఐపీఎల్‌కే స్పెషల్‌గా నిలిచే ఇన్నింగ్స్‌తో ఆకట్టుకోవడంతో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ భారీ స్కోరు చేసింది. తొలి ఓవర్ నుంచే సన్‌రైజర్స్ బౌలర్లపై వైభవ్ విరుచుకుపడ్డాడు. ఈషాన్ మలింగ బౌలింగ్‌లో సిక్సర్‌తో ఖాతా తెరిచిన అతను.. మూడో ఓవర్లో కెప్టెన్ కమిన్స్‌ను టార్గెట్ చేశాడు. ఖతర్నాక్ షాట్లతో హ్యాట్రిక్ సిక్సర్లు, ఓ ఫోర్‌తో 25 పరుగులు పిండుకున్నాడు. సాకిబ్ హుస్సేన్ వేసిన నాలుగో ఓవర్లో మరో 3 సిక్సర్లు బాది కేవలం 16 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఓవైపు సూర్యవంశీ విజృంభిస్తుంటే.. మరో ఎండ్‌లో జైస్వాల్ (29) సింగిల్స్ తీస్తూ అతనికి స్ట్రయిక్ ఇచ్చాడు. పవర్‌ప్లేలోనే రాజస్థాన్ 80 రన్స్ చేస్తే. ఇందులో జైస్వాల్ సహకారం 19 పరుగులే ఉన్నాయంటే వైభవం విధ్వంసం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఫీల్డింగ్ మారిన తర్వాత కూడా సూర్య సిక్సర్ల వేట ఆగలేదు. ఏడో ఓవర్లో సాకిబ్ హుస్సేన్‌కు మరో సిక్సర్ రుచి చూపించిన వైభవ్.. ప్రఫుల్ హింగే బౌలింగ్‌లో రెండు సిక్సర్లు, రెండు ఫోర్లతో చెలరేగాడు. దాంతో క్రిస్ గేల్ పేరిట ఉన్న ఐపీఎల్ ఫాస్టెస్ట్ సెంచరీ (30 బంతుల్లో) రికార్డును బద్దలు కొట్టడం ఖాయం అనిపించింది. కానీ, హింగే వేసిన షార్ట్ పిచ్ బంతిని అప్పర్ కట్ చేయబోయి డీప్ థర్డ్ మ్యాన్ వద్ద స్మరన్‌కు క్యాచ్ ఇచ్చిన వైభవ్ తీవ్ర నిరాశతో వైభవ్ పెవిలియన్ చేరాడు. తొలి వికెట్‌కు 125 పరుగుల భాగస్వామ్యం ముగిసిన తర్వాత జైస్వాల్ ఎక్కువసేపు క్రీజులో నిలవలేదు.

శివాంగ్ గూగ్లీకి భారీ షాట్ ఆడబోయి అభిషేక్‌కు క్యాచ్ ఇచ్చాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన ధ్రువ్ జురెల్, కెప్టెన్ రియాన్ పరాగ్ (26)తో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపాడు. జురెల్ కూడా సన్‌రైజర్స్ బౌలర్లను ఆడుకుంటూ భారీ షాట్లతో ఫోర్లు, సిక్సర్లు కొట్టాడు. ఈ క్రమంలో 20 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకోగా.. రాజస్థాన్ 14.4 ఓవర్లలోనే 200 పరుగుల మార్కును దాటింది. కానీ, అదే ఓవర్ చివరి బాల్‌కు హింగే బౌలింగ్‌లో నితీశ్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. 15 ఓవర్లకు 207/3తో నిలిచిన రాయల్స్ 270 స్కోరుచేసేలా కనిపించింది. కానీ, స్లాగ్ ఓవర్లలో సన్‌రైజర్స్ బౌలర్లు పుంజుకున్నారు. అద్భుతమైన లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేసి చివరి ఐదు ఓవర్లలో 36 పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లు పడగొట్టారు. షనక (5), డొనొవన్ ఫెరీరా (12), బర్గర్ (1), ఆర్చర్ (4) ఫెయిలయ్యారు. రవీంద్ర జడేజా (11 నాటౌట్) పోరాటంతో రాజస్థాన్ 240 మార్కు దాటింది.

# అనవసర నిర్ణయమే గుజరాత్ కొంపముంచింది

## టీమిండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్

గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో పాటు టీమ్ మేనేజ్‌మెంట్‌పై టీమిండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ విమర్శలు గుప్పించాడు. వారు తీసుకున్న పనికిమాలిన నిర్ణయమే గుజరాత్ టైటాన్స్ విజయవకాశాలను దెబ్బతీసిందన్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా మంగళవారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)తో జరిగిన క్వాలిఫయర్-1లో సమష్టిగా విఫలమైన గుజరాత్ టైటాన్స్ 92 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. ఈ భారీ విజయంతో ఆర్‌సీబీ ఫైనల్‌కు దూసుకెళ్లగా.. గుజరాత్ టైటాన్స్‌కు క్వాలిఫయర్-2 ఆడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ మ్యాచ్ గురించి తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అశ్విన్.. కీలకమైన క్వాలిఫయర్-1లో కుల్వంత్ ఖేజ్రోలియాను ఎందుకు ఆడించారో తనకు అర్థం కావడం లేదన్నాడు. అతను ఒకే ఓవర్‌లో 28 పరుగులు ఇచ్చాడని, అది మ్యాచ్ మూమెంటమ్‌ను మార్చేసిందని అభిప్రాయపడ్డాడు. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ తీసుకున్న నిర్ణయాలు, బౌలింగ్ మార్పులు కూడా సరిగ్గా లేవని విమర్శించాడు.'రషీద్ ఖాన్‌కు ఈ సీజన్ అంత బాగా సాగలేదు. ఐపీఎల్ 2026 సీజన్ మొత్తం స్పిన్నర్లకు అంత గొప్పగా ఏమీ లేదు. కానీ మిగతా స్పిన్నర్లతో పోలిస్తే రషీద్ ఖాన్‌కు ఇది కాస్త మెరుగైన సీజన్ అని చెప్పవచ్చు. అయితే, ఏడో ఓవర్ లోనే రషీద్‌ను బౌలింగ్‌కు దించకుండా శుభ్‌మన్ గిల్ ఒక మంచి అవకాశాన్ని చేజార్చుకున్నాడనేది నా వ్యక్తిగత అభిప్రాయం. ఈ ఐపీఎల్‌లో శుభ్‌మన్ గిల్ అత్యుత్తమ కెప్టెన్లలో ఒకడిగా కాకపోయినా.. మెరుగైన కెప్టెన్లలో ఒకడిగా రాణించాడు. ముఖ్యంగా అతను తన బ్యాటింగ్ శైలిని మార్చుకున్న విధానానికి నేను హాట్సాఫ్ చెప్తాను. అయితే వారి జట్టులో కొన్ని బలహీనతలు, లోపాలు ఉన్నాయి. వాటిని వారు హోమ్ అడ్వాంటేజ్‌ను ఉపయోగించుకుని కవర్ చేశారు. తటస్థ వేదికలో ఆర్‌సీబీ.. గుజరాత్ టైటాన్స్ లోపాలను బట్టబయలు చేసింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలవడం చాలా కీలకం. శుభ్‌మన్ టాస్ గెలిచి ముందుగా ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. కానీ ఈరోజు వారు కుల్వంత్ ఖేజ్రోలియాను ఎందుకు ఆడించారో నాకు అస్సలు అర్థం కాలేదు. మీరు ఎవరినైనా ఆడించాలనుకుంటే, వారి బౌలింగ్‌లో ఏదైనా మిస్టరీ ఉండాలి. అతనేమీ మిస్టరీ స్పిన్నర్ లేదా మిస్టరీ బౌలర్ కాదు. ఇప్పటికే కొన్ని మ్యాచ్‌లు ఆడాడు. 15వ ఓవర్‌లో ఏకంగా 28 పరుగులు వచ్చాయి. అది ఆటను పూర్తిగా మార్చేసింది.'అని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీ 255 పరుగుల భారీ లక్ష్యాన్నినిర్దేశించగా.. గుజరాత్ టైటాన్స్ 162 పరుగులకే కుప్పకూలింది. సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మధ్య జరిగే ఎలిమినేటర్ విజేతతో గుజరాత్ టైటాన్స్ క్వాలిఫయర్-2 ఆడనుంది.


# పాటిదార్‌పై అంబటి రాయుడు ప్రశంసల జల్లు

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) కెప్టెన్ రజత్ పాటిదార్‌పై టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు ప్రశంసల జల్లు కురిపించాడు. గత నాలుగేళ్లలో ఊహించని రీతిలో రజత్ పాటిదార్ మెరుగయ్యాడని కొనియాడాడు. మరే ఆటగాడు కూడా ఈ స్థాయిలో ఇంప్రూవ్ కాలేదని కితాబిచ్చాడు. భవిష్యత్తులో టీమిండియా తరఫున కూడా గొప్ప ఇన్నింగ్స్‌లు ఆడుతాడని జోస్యం చెప్పాడు.ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా గుజరాత్ టైటాన్స్‌తో మంగళవారం జరిగిన క్వాలిఫయర్-1లో రజత్ పాటిదార్ మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన కనబర్చాడు. అతని విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆర్‌సీబీ 92 పరుగులతో విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లింది.ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్ఫో షోలో ఈ మ్యాచ్ గురించి అంబటి రాయుడు మాట్లాడాడు. 'రజత్ పాటిదార్ అసాధారణమైన ఇన్నింగ్స్ ఆడాడు. పిచ్‌ను అర్థం చేసుకోవడానికి ఆరంభంలో కాస్త సమయం తీసుకున్నాడు. ఆ తర్వాత తనదైన షాట్లతో చెలరేగాడు. ఆ షాట్లలోని ప్రత్యేకత ఏంటంటే.. ఇదే ఆటగాడు 2022 ప్లేఆఫ్స్‌లో కూడా సెంచరీ కొట్టాడు. అప్పట్లో అతను బ్యాట్ ఫేస్ క్లోజ్ చేసి.. ఎక్కువగా ఆన్‌సైడ్ ఆడేవాడు. కానీ ఇప్పుడు టెక్నికల్ పరంగా చూస్తే అతను తన బ్యాట్ ఫేస్‌ను ఓపెన్ చేసి ఆడుతున్నాడు. అతని బ్యాట్ స్పీడ్ కూడా మెరుగైంది. గత నాలుగేళ్లలో ఏ ఆటగాడు కూడా ఈ స్థాయిలో ఇంప్రూవ్ అవ్వడం నేను చూడలేదు. గతేడాదితో పోల్చి చూసినా కూడా.. చాలా మెరుగయ్యాడు. ముఖ్యంగా ఫాస్ట్ బౌలర్లను అద్భుతంగా ఎదుర్కొంటున్నాడు. తన బ్యాటింగ్‌ను మెరుగుపర్చుకునేందుకు రజత్ పాటిదార్ తీవ్రంగా శ్రమించి ఉంటాడు. అలాగే ఇలాంటి ఇన్నింగ్స్ కోసం ఎదురు చూసినట్లున్నాడు. తన అనుభవాన్ని ఉపయోగించి జట్టుకు అవసరమైన పరిస్థితుల్లో అద్భుతమైన కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు.ఐపీఎల్ చరిత్రలోనే ఇది ఒక లెజండరీ ఇన్నింగ్స్ అని చెప్పవచ్చు. ప్లేఆఫ్స్ మ్యాచ్‌లు తీవ్రమైన ఒత్తిడితో ఉంటాయి. ఇలాంటి ఇన్నింగ్స్‌లను మనం చాలా అరుదుగా చూస్తుంటాం. నాణ్యమైన ఫాస్ట్ బౌలర్లు, స్పిన్నర్లను ఎదుర్కొంటూ ఎవరైనా ఇంత స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయడం అంత సులువు కాదు.నా దృష్టిలో.. ఈ ఆటగాడు భవిష్యత్తులో కేవలం ఆర్‌సీబీ కోసమే కాకుండా టీమిండియా తరఫున కూడా గొప్ప ఇన్నింగ్స్‌లు ఆడుతాడని ఆశిస్తున్నా. క్వాలిఫైయర్ 1 మ్యాచ్‌లో అతను బ్యాటింగ్ చేసిన విధానం చూశాక, అతను ఇప్పుడు ఒక సరికొత్త లీగ్ బ్యాటర్ల జాబితాలోకి చేరిపోయాడనిపిస్తోంది. భవిష్యత్తులో అతను ఇంతకంటే మెరుగైన ఇన్నింగ్స్‌లు ఆడతాడని నేను భావిస్తున్నాను.

# మహేష్ బాబునా ఫేవరేట్ తెలుగు హీరో

## సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు తన ఫేవరేట్ తెలుగు క్రికెటర్ అని సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తెలిపాడు. తాను చాలా తక్కువగా సినిమాలు చూస్తానని, సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆడే సమయంలో తెలుగు సినిమాల గురించి సహచర ఆటగాళ్లతో చర్చిస్తానని చెప్పుకొచ్చాడు.ప్రస్తుతం ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్‌గా ప్యాట్ కమిన్స్ సత్తా చాటుతున్నాడు. వెన్ను గాయంతో ఫస్టాఫ్ సీజన్ మ్యాచ్‌లకు దూరమైన కమిన్స్.. సెకండాఫ్ సీజన్ మ్యాచ్‌లకు అందుబాటులోకి వచ్చాడు. ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అద్వితీయమైన ప్రదర్శనతో ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది. రెండో టైటిల్ గెలవడంపై కన్నేసింది.ఐపీఎల్ ప్రమోషన్స్ కార్యక్రమాల్లో పాల్గొన్నప్పుడు ప్యాట్ కమిన్స్ తెలుగు సినిమాలు, హీరోల గురించి మాట్లాడాడు. సినిమాల డైలాగ్స్ కూడా చెప్పాడు. సూపర్ స్టార్ మహేష్ బాబును కూడా ప్రత్యేకంగా కలుసుకున్న కమిన్స్.. అందుకు సంబంధించి ఫొటోను సోషల్ మీడియా వేదికగా పంచుకొని తన అభిమానాన్ని చాటుకున్నాడు.ఐపీఎల్ యాడ్ షూటింగ్స్ సమయంలో మహేష్ బాబుతో కమిన్స్ భేటి అయ్యాడు. ఆ సమయంలో మహేష్ బాబుతో దిగిన ఫోటోను




సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. 'ప్రిన్స్ ఆఫ్ టాలీవుడ్‌తో మధ్యాహ్న సమయాన్ని సరదాగా గడిపాను'అని క్యాప్షన్ ఇచ్చాడు. మహేష్ బాబు కూడా తాను కమిన్స్‌కు పెద్ద అభిమానినని బదులిచ్చాడు.స్టార్ స్పోర్ట్స్ తెలుగు, ప్రమోషనల్ వీడియోల్లో ప్యాట్ కమిన్స్ టాలీవుడ్ టాప్ హీరోల ఐకానిక్ డైలాగ్స్ చెప్పి తెలుగు అభిమానులను ఫిదా చేశాడు. 'ఒక్కసారి కమిట్ అయితే నా మాట నేనే వినను' అనే మహేష్ బాబు (పోకిరి) డైలాగ్‌ను కమిన్స్ ఎంతో స్టైలిష్‌గా చెప్పాడు. అల్లు అర్జున్ పుష్ప సినిమాలోని 'పుష్ప అంటే ఫ్లవర్ అనుకుంటివా.. ఫైరూ'అంటూ పుష్ప మేనరిజం చేసి చూపించాడు. పవన్ కళ్యాణ్ సిగ్నేచర్ మేనరిజం (గడ్డం కింద చేయి తిప్పడం) కూడా చేసి నెటిజన్లను ఆకట్టుకున్నాడు. బుధవారం న్యూఛండీఘర్ వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో జరిగే ఎలిమినేటర్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచి క్వాలిఫయర్-2కు అర్హత సాధించాలనే పట్టుదలతో ఉంది. పాయింట్స్ టేబుల్‌లో టాప్-2లో నిలిచిన ఆర్‌సీబీ, గుజరాత్ టైటాన్స్‌తో సమంగా 18 పాయింట్స్ సాధించినా.. పేలవ రన్‌రేట్ కారణంగా సన్‌రైజర్స్ మూడో స్థానానికి పరిమితమైంది. అయితే 2016లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తొలిసారి టైటిల్ గెలిచినప్పుడు కూడా మూడో స్థానంలోనే నిలిచింది. అప్పుడు ఫైనల్లో ఆర్‌సీబీని ఓడించి టైటిల్ గెలిచింది. తాజా సీజన్‌లో కూడా ఆర్‌సీబీనే ఫైనల్ చేరడంతో సన్‌రైజర్స్ టైటిల్ లోడింగ్ అంటూ ఫ్యాన్స్ హంగామా చేస్తున్నారు.




# వరల్డ్ రికార్డులు బద్దలు కొట్టిన రన్ మెషీన్

ఐపీఎల్ 2026 క్వాలిఫైయర్ 1 మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ విధ్వంసకర బ్యాటింగ్ తో రెచ్చిపోయాడు. ఈ మ్యాచ్ లో కోహ్లీ కేవలం 25 బంతుల్లోనే 1 సిక్స్, 5 ఫోర్ల సహాయంతో 43 పరుగులు సాధించాడు. ఈ ఇన్నింగ్స్ తో ఆయన ఐపీఎల్ 2026 సీజన్ లో 600 పరుగుల మైలురాయిని అందుకున్నాడు. ఐపీఎల్ హిస్టరీలోనే వరుసగా నాలుగు సీజన్లలో 600 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేసిన ఏకైక బ్యాటర్‌గా కోహ్లీ సరికొత్త రికార్డు సృష్టించాడు. అలాగే గుజరాత్ టైటాన్స్ పై 500 పరుగుల మార్కును దాటడం ద్వారా, ఐపీఎల్ లో ఎనిమిది వేర్వేరు జట్లపై 500 కంటే ఎక్కువ పరుగులు చేసిన ఫస్ట్ ప్లేయర్‌గా నిలిచాడు. ఈ సీజన్ లో ఇప్పటివరకు ఆడిన 15 ఇన్నింగ్స్ లో కోహ్లీ 50.00 యావరేజ్, 164.38 అద్భుతమైన స్ట్రైక్ రేట్ తో 600 పరుగులు చేశాడు. ఆయన ఐపీఎల్ కెరీర్ లో ఒక సీజన్ లో నమోదైన బెస్ట్ స్ట్రైక్ రేట్ ఇదే కావడం విశేషం. ఇందులో ఒక సెంచరీ, నాలుగు హాఫ్ సెంచరీలు ఉండగా బెస్ట్ స్కోరు 105లి పరుగులుగా ఉంది. 2022 సీజన్ లో కేవలం 341 పరుగులకే పరిమితమై ఫామ్ లేమితో ఇబ్బంది పడ్డ కోహ్లీ, ఆ తర్వాత టి20 క్రికెటర్ గా తనను తాను రీఇన్వెంట్ చేసుకున్న తీరు అసాధారణం. వయసు పెరుగుతున్నా, అంతర్జాతీయ టి20ల నుండి రిటైర్ అయినా ఐపీఎల్ లో ఆయన గ్రాఫ్ ఏమాత్రం తగ్గలేదు.కోహ్లీ కంబ్యాక్ జర్నీ 2023 సీజన్ లో 639 పరుగులతో గ్రాండ్‌గా స్టార్ట్ అయింది. ఆ ఏడాది రెండు సెంచరీలు, ఆరు హాఫ్ సెంచరీలతో టోర్నమెంట్‌లో ఫోర్త్ హైయెస్ట్ రన్ గెట్టర్‌గా నిలిచాడు. ఆ తర్వాత సీజన్ లో స్పిన్నర్లపై తిరుగులేని ఆధిపత్యం ప్రదర్శిస్తూ ఏకంగా 741 పరుగులు సాధించి ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్నాడు. ఆ సీజన్ లో 38 సిక్సర్లు బాదడం విశేషం. ఇక గత సీజన్ లో ఆర్‌సీబీ టైటిల్ విన్నర్ గా నిలవడంలో కోహ్లీ కీలక పాత్ర పోషించాడు. కఠినమైన కండిషన్స్ లో అడాప్టబిలిటీ చూపిస్తూ 15 ఇన్నింగ్స్ లో 8 హాఫ్ సెంచరీలతో 657 పరుగులు చేసి టీమ్ ను ముందుండి నడిపించాడు.ఈ ప్రతిష్టాత్మక క్వాలిఫైయర్ 1 మ్యాచ్ లో టాస్ గెలిచిన గుజరాత్ టైటాన్స్ మొదట ఫీల్డింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో ఆర్సీబీ 5 వికెట్లు 254 పరుగుల భారీ స్కోరు సాధించింది. క్వాలిఫయర్ మ్యాచ్ లో ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. రజత్ పతిదార్ కెప్టెన్ ఇన్నింగ్స్ (33 బంతుల్లో 93 నాటౌట్, 5 ఫోర్లు, 9 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. జాసన్ హోల్డర్, కగిసో రబాడ కు రెండేసి వికెట్లు దక్కాయి.

# టీ20 క్రికెట్ హిస్టరీలోనే సరికొత్త మైలురాయి

ఇండియన్ ప్రీమియర్ లీ 2026 క్వాలిఫయర్ 1 మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్ రజత్ పతిదార్ హిస్టారికల్ పర్ఫార్మెన్స్ తో సరికొత్త చరిత్ర సృష్టించాడు. మంగళవారం గుజరాత్ టైటాన్స్ తో జరిగిన హై-వోల్టేజ్ పోరులో పాటిదార్ బౌండరీల వర్షం కురిపించాడు. ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడుతూ కేవలం 33 బంతుల్లోనే 5 ఫోర్లు, 9 భారీ సిక్సర్ల సాయంతో 93 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్ ఆడే క్రమంలో ఆయన ఐపీఎల్ 2026 సీజన్ లో తన మొత్తం సిక్సర్ల సంఖ్యను 41 కి చేర్చాడు. ఈ అద్భుతమైన ఫీట్ ద్వారా ఒకే టీ20 టోర్నమెంట్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన కెప్టెన్‌గా ప్రపంచ క్రికెట్ లోనే సరికొత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఒకే టీ20 సిరీస్ లేదా టోర్నమెంట్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన కెప్టెన్ రికార్డు గతంలో రాజస్థాన్ రాయల్స్ ప్రెసెంట్ కెప్టెన్ రియాన్ పరాగ్ పేరిట ఉండేది. 2023-24 డొమెస్టిక్ సీజన్ లో జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అస్సాం జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తూ మొత్తం 40 సిక్సర్లను పరాగ్ సాధించాడు. తాజా మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ పై 9 సిక్సర్లు బాదడం ద్వారా రజత్ పతిదార్ ఆ మార్కును అధిగమించి 41 సిక్సర్లతో అగ్రస్థానానికి చేరుకున్నాడు. పతిదార్ బ్యాటింగ్ పవర్ చూసి స్టేడియంలోని ఫ్యాన్స్ అంతా ఫుల్ జోష్ లో మునిగిపోయారు.ఇక ఐపీఎల్ రికార్డుల విషయానికి వస్తే ఒకే ఐపీఎల్ సీజన్ లో కెప్టెన్‌గా అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డు ఇప్పటివరకు శ్రేయస్ అయ్యర్ పేరిట ఉండేది. ఆయన ఐపీఎల్ 2025 సీజన్ లో పంజాబ్ కింగ్స్ జట్టుకు నాయకత్వం వహిస్తూ 39 సిక్సర్లు బాదాడు. గుజరాత్ టైటాన్స్ తో జరిగిన క్వాలిఫైయర్ 1 మ్యాచ్ ద్వారా పాటిదార్ ఆ రికార్డును ఈజీగా క్రాస్ చేశాడు. ఒక ఐపీఎల్ ఎడిషన్ లో అత్యధిక సిక్సర్లు కొట్టిన ఏకైక కెప్టెన్‌గా సరికొత్త మైలురాయిని సెట్ చేశాడు. కెప్టెన్సీ ప్రెజర్ ఉన్నప్పటికీ పతిదార్ ఆడిన ఇన్నింగ్స్ ఆర్‌సీబీని మెరుగైన స్థితిలో నిలిపింది.గుజరాత్ తో జరిగిన ఈ నాకౌట్ మ్యాచ్ లో పతిదార్ సిక్సర్ల విధ్వంసం అతడిని ఐపీఎల్ ఎలైట్ లిస్ట్ లో చేర్చింది. ఒకే మ్యాచ్ లో 9 సిక్సర్లు కొట్టడం ద్వారా ఐపీఎల్ లో ఒక ఇన్నింగ్స్ లో అత్యధిక సిక్సర్లు కొట్టిన వీరుల జాబితాలో విరాట్ కోహ్లీ, క్రిస్ గేల్, ఇషాన్ కిషన్ వంటి ప్లేయర్లను ఆయన వెనక్కి నెట్టారు. క్వాలిఫయర్ 1 లాంటి అత్యంత ఒత్తిడితో కూడిన మ్యాచ్ లో ఆర్‌సీబీ కెప్టెన్ చూపించిన ఈ అగ్రెసివ్ బ్యాటింగ్ శైలి జట్టుకు భారీ స్కోరు అందించడమే కాకుండా ఫైనల్ చేరాలనే నమ్మకాన్ని రెట్టింపు చేసింది.


# మా ఊరి వాతావరణమే ఎల్లమ్మకు చేరువ చేసింది



బలగం వేణు దర్శకత్వం వహిస్తున్న ఎల్లమ్మలో హీరోగా దేవిశ్రీప్రసద్ నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పార్ట్ మొదలయ్యింది. తాను కథానాయకుడిగా 'ఎల్లమ్మ' సినిమాని చేయడానికి స్ఫూర్తినిచ్చిన విషయాల్ని ఓ వీడియోతో పంచుకున్నారు దేవిశ్రీప్రసాద్. సంగీత దర్శకుడిగా సుపరిచితమైన ఆయన కథానాయకుడిగా 'ఎల్లమ్మ' సినిమాతో తెరకు పరిచయం అవుతున్న సంగతి తెలిసిందే. వేణు ఎల్దండి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై శిరీష్ నిర్మిస్తున్నారు. తెలుగుతోపాటు, తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల దేవిశ్రీ ప్రసాద్ తన స్వగ్రామమైన వెదురుపాకని సందర్శించి, ఆ ఊరి జాతర వేడుకల్లో భాగమయ్యారు. అందుకు సంబంధించిన వీడియోను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. ఆ వీడియోలో ఆయన మాట్లాడుతూ 'మా నాన్న జన్మించిన ఊరు వెదురుపాక. ప్రకృతి, గ్రామీణ జీవన సౌందర్యం గురించి తెలుసుకోవాలని మా నాన్న చిన్నప్పుడు మమ్మల్ని తరచూ చెన్నై నుంచి వెదురుపాక తీసుకొచ్చేవారు. మా మూలాలతో, మనుషులతో అనుబంధం కొనసాగాలని ఇక్కడే ఓ అందమైన ఇల్లు కూడా నిర్మించుకున్నాం. సంస్కృతి, జానపద కళలు, దైవత్వం ఎంత అందమైనవో నాకు నేర్పిన ఊరు ఇదే. ఆ అనుభూతులే నేను 'ఎల్లమ్మ' సినిమా చేయడానికి స్ఫూర్తినిచ్చాయన్నారు.

# పెద్ది మూవీ జపాన్‌లో విడుదల లేనట్లే

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన పాన్ ఇండియా స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా పెద్దిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ చిత్రాన్ని ఆసక్తిగా ఎదురుచూస్తున్న జపాన్ అభిమానులకు ఇప్పుడు ఊహించని షాక్ తగిలింది. మొదట్లో చిత్రబృందం పెద్ది సినిమాను భారతదేశంతో పాటు జపాన్‌లో కూడా అదే రోజున విడుదల చేయాలని ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం. గతంలో ఆర్‌ఆర్‌ఆర్ సినిమా జపాన్‌లో భారీ విజయం సాధించడంతో అక్కడ రామ్‌చరణ్‌కు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఆ సినిమా ద్వారా ఆయన నటనకు జపాన్ ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభించింది. దీంతో పెద్ది సినిమాను కూడా జపాన్‌లో ఒకేసారి విడుదల చేస్తే మంచి స్పందన వస్తుందని నిర్మాతలు భావించినట్లు తెలుస్తోంది. జపాన్ అభిమానులు కూడా ఈ వార్తతో ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. అయితే విడుదలకు కొద్ది రోజుల ముందు చిత్రబృందం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కొన్ని అనివార్య కారణాల వల్ల జపాన్‌లో పెద్ది సేమ్ డే రిలీజ్‌ను నిలిపివేసినట్లు తెలుస్తోంది. దీంతో జూన్ 4న సినిమా అక్కడ విడుదల కాన్సలైంది.ఈ వార్తతో జపాన్‌లోని రామ్‌చరణ్ అభిమానులు తీవ్ర నిరాశకు గురైనట్లు తెలుస్తోంది. అలాగే అక్కడ నివసిస్తున్న భారతీయ ప్రేక్షకులు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఒకవేళ అదే రోజు విడుదల జరిగి ఉంటే అంతర్జాతీయ బాక్సాఫీస్ వద్ద భారీ స్థాయిలో కలెక్షన్లు నమోదు అయ్యే అవకాశముందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక పెద్ది చిత్రంలో రామ్‌చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు.






# బికినీ షాట్ లో సెగలు పుట్టిస్తున్న దంగల్ బ్యూటీ!

అమాయకపు చూపులతో.. గ్లామర్ అందాలతో కుర్రకారు హృదయాలను దోచుకునే సాన్య మల్హోత్రా గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అమీర్ ఖాన్ ప్రధానోపాత్రలో స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో వచ్చిన దంగల్ సినిమాలో కీలక పాత్ర పోషించి, ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె.. ఈ ఒక్క సినిమాతో ఊహించని విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమా తర్వాత పలు బాలీవుడ్ చిత్రాలలో నటిస్తూ భారీ పాపులారిటీ అందుకున్న సాన్యా.. ఈ మధ్యకాలంలో నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ సెగలు పుట్టించే రేంజ్ లో గ్లామర్ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటోంది.

అందులో భాగంగానే తాజాగా ఇంస్టాగ్రామ్ వేదికగా తాజాగా పంచుకున్న ఫోటోలు విపరీతంగా వైరల్ అవుతున్నాయి. బికినీనీ ధరించిన ఈమె ఈ అందాలను మరింత ఎలివేట్ చేస్తూ ఫోటోలకు ఫోజులిచ్చింది. చిన్న కోట్ ధరించి కొన్ని ఫోటోలలో అందాలు దాచేసిన ఈమె.. మరికొన్ని ఫోటోలలో గ్లామర్ ప్రదర్శన చేసి సోషల్ మీడియాలో మంట రాజేసింది. అటు భిన్నమైన ఫోజులకు నెటిజన్స్ కూడా భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. సాన్యా మల్హోత్ర లేటెస్ట్ ఫోటోషూట్ అభిమానులను విపరీతంగా అలరిస్తోంది.



## కమల్‌హాసన్‌ను కలిసిన భాగ్యశ్రీ భోర్సే

కోలీవుడ్ నటుడు శివ కార్తికేయన్ 'సెయాన్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కమల్ హాసన్ సొంత నిర్మాణసంస్థపై ఈ సినిమా రానుంది. ఇందులో హీరోయిన్‌గా నటిస్తోన్న భాగ్యశ్రీ బోర్సే తాజాగా కమల్‌ను కలిశారు. ఆయనతో దిగిన ఫొటోలను పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. డియర్ కమల్ హాసన్ సర్.. చిన్నప్పటినుంచి మిమ్మల్ని చూస్తూ పెరిగాను. ఇప్పుడు ఆ చిన్న అమ్మాయి మీ సినిమాలో నటిస్తోంది. మీరు నా తలపై చేయి వేసి ఆశీర్వదించిన క్షణాలను వర్ణించడానికి మాటలు సరిపోవు. మీరు గర్వపడేలా చేస్తానని ప్రామిస్ చేస్తున్నా అని భాగ్యశ్రీ పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఈ ఫోటో, ఆమె పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'అమరన్' విజయం తర్వాత శివకార్తికేయన్.. కమల్‌హాసన్ సొంత నిర్మాణసంస్థలో చేస్తున్న రెండో చిత్రమిది. శివకుమార్ మురుగేశన్ తెరకెక్కిస్తున్నారు. 'ఇది గ్రామీణ నేపథ్యంలో సాగే సినిమా. కుటుంబ ప్రేక్షకుల్ని అలరించే భావోద్వేగాలు, మాస్ యాక్షన్, వినోదాన్ని మిళితం చేసుకుని ఉంటుందని టీమ్ తెలిపింది. ఈ సినిమా అక్టోబరులో థియేటర్లలోకి రానుంది.

Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA